కర్నూలు | నంద్యాల

వార్త

27 నవంబర్ , 2024 బుధవారం పేజీలు 4


# శ్రీశైలంమల్లన్నను దర్శించుకున్న.. హోంశాఖ మంత్రి



**శ్రీశైలంప్రాజెక్టు, నవంబర్26, ప్రభాతవార్త**

కార్తికమాసం పర్వదినంను పురస్కరించుకోని మంగళవారంనాడు ఉదయం ఏపి హో ంశాఖ మంత్రి వంగలపుడి అనిత కుటుంబ సమేతంగా శ్రీశైల మల్లన్న దర్శనార్ధమై చేరుకోవడం జరిగింది. ఆలయం రాజగోపురం వద్ద అదికారులు, అర్చకస్వాములు సంప్రదాయబద్ధంగా సాదర స్వాగతం పలికారు. తదనంతరం శ్రీస్వామిఅమ్మవార్ల ఉభయ దేవాలయాలను దర్శించుకోని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. తదుపరి అమ్మవారి ఆలయ ప్రాకార మండపంలో వేదపండింతులు వేధాశీర్వచనములు వల్లించగా అర్చకస్వాములు తీర్ధప్రసాదాలను అందించారు. అనంతరం దేవస్థానం అధికారులు శేషవస్త్రములతో సత్కరించి లడ్డు ప్రసాదాలను అందజేసారు. తదుపరి శ్రీస్వామిఅమ్మవార్ల చిత్రపటంను భహుకరించారు.

## జాతీయస్థాయి సబ్‌జూనియర్ ఉషూ.. పోటీలలో జిల్లా క్రీడాకారులు

**- రాజ్యసభ మాజీ సభ్యులు**

**కర్నూలు విద్య, నవంబర్ 26, ప్రభాతవార్తః**

ఈనెల నవంబర్ 29 నుండి డిసెంబర్ 4 వరకు పంజాబ్ రాష్ట్రంలోని అమృత్‌సర్‌లో 22వ జాతీయస్థాయి సబ్ జూనియర్ ఉషూ చాంఫియన్‌షిఫ్ పోటీలకు జిల్లాకు చెందిన ముగ్గురు విద్యార్థులు ఎంపికయ్యారు. ఎస్ఎండి సాద్ బాష, ఎం పవన్, ఎస్ఎండి జాద్ బాషలకు మౌర్య ఇన్ నందు అభినందన కార్యక్రమం జరిగింది రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్ ఎంపికైన క్రీడాకారులను అభినందిస్తు ఉషూ క్రీడాకారులు మన జిల్లాకు జాతీయస్థాయిలో పతకాలు సాధించాలన్నారు. అనంతరం జాతీయస్థాయిలో పాల్గ ొంటున్న క్రీడాకారులకు ఆర్థికసాయం అందజేసినట్లు జిల్లా ఉషూ సంఘం కార్యదర్శి టీ శ్రీనివాసులు తెలిపారు.



# జిల్లాలో..త్రాగునీటి సమస్యలు తలెత్తకూడదు

**- రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్‌ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్**

**రానున్న వేసవిలో జిల్లాలో ఎక్కడా కూడ త్రాగునీటి సమస్యలు తలెత్తకుండ తగిన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ అధికారులను అదేశించారు. మంగళవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్‌హాల్‌లో రబీ పంటలకు నీటి విడుదలకు సంబంధించి నీటి పారుదల సలహా మండలి సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ వర్షాలు బాగ పడ్డాయని తాగునీటి సమస్య వచ్చే అవకాశం ఉండరాదన్నారు. త్రాగునీటి సమస్యకు అత్యధిక ప్రాధాన్యతగా తీసుకోవాలని అధికారులకు సూచించారు.**

**కర్నూలు హాస్పిటల్, నవంబర్ 26, ప్రభాతవార్తః**

గ్రామాల్లో వాటర్ డిస్ట్రిబ్యూషన్ సిస్టం సిపిడబ్ల్యుఎస్ పథకం కింద ఫిల్టర్ బెడ్స్ ఓ అండ్ ఎమ్ సమస్యలు ఏమైనా ఉన్నాయా అని మంత్రి అధికారులను ఆరా తీశారు. కొన్నిచోట్ల ఫిల్టర్ బెడ్స్ ఓ అండ్ ఎం సమస్యలు గుర్తించడం జరిగిందని ఈ అంశంపై రాష్ట్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపామని అధికారులు తెలిపారు. ప్రభుత్వానికి పంపిన వివరాలను తనకు అందజేయాలని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సమస్యలు పరిష్కరిస్తానని మంత్రి పేర్కొన్నారు. జిల్లా కలెక్టరు రంజిత్ బాషా మాట్లాడుతూ జిల్లాలో ప్రతి గ్రామాన్ని సందర్శించి తాగునీటి సమస్య గుర్తించి అందుకు అనుగుణంగా చర్యలు తీసుకోవాలని డిపీఓ, జడ్పీ సిఈఓను అదేశించారు. సబ్ కలెక్టర్, ఆర్డీఓలు కూడ ఈ అంశంపై సమీక్షించాలన్నారు. పెద్ద సమస్యలు ఉంటే ఇప్పుడే నిధుల మంజూరుకు రాష్ట్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాలని సూచించారు. హంద్రీ నీవా నీటితో 68 చెరువులను నీటితో నింపే అంశానికి సబంధించి మార్చిలోపు అన్ని చెరువులను నింపాలని కలెక్టర్ ఇరిగేషన్ అధికారులను అదేశించారు. పాణ్యం ఎమ్మెల్యే గౌరుచరితారెడ్డి మాట్లాడుతూ కర్నూలు జిల్లా వెనకబడిన జిల్లా అని ఇక్కడ ఎక్కువగా సన్నా, చిన్నకారు రైతులు ఉన్నారన్నారు. పాణ్యం నియోజకవర్గంలో హంద్రీ నీవా పక్కానే ఉనా ్న తాగు, సాగునీటి ఇబ్బందులు ఎదురవుతున్నాయన్నారు. ఆధోని ఎమ్మెల్యే పార్థసారథి మాట్లాడుతూ రాబోయే వేసవిలో ఆధోని పట్టణానికి తాగునీటి సమస్య రాకుండా తగు చర్యలు తీసుకోవాలని కోరారు. గ్రామ పంచాయితీలకు 15వ ఆర్థిక సంఘం నిధులు విడుదల చేయడం జరిగిందని ఆ మొత్తాలను పాత బిల్లులకు అడ్జెస్ట్ చేసుకుంటున్నారని అలా జరగకుండా చూడాలని తాగునీటి సమస్యల లేకుండా నిధులు వినియోగించేలా చూడాలని అధికారులను కోరారు. ఆలూరు ఎమ్మెల్యే విరుపాక్షి మాట్లాడుతూ ఎల్ సి నుండి ఏప్రిల్ 15 వరుకు పంటలకు



నీరు అందించాలని దేవనకొండ మండలంలో చెరువులకు మరమ్మత్తులు చేయించాలని కోరారు. సమావేశంలో కొన్ని తీర్మాణాలను అమోదించారు. కెసి కెనాల్ నీటి విడుదలకు సంబంధించి ఎక్కువ విస్తీర్ణం నంద్యాల జిల్లాలో ఉన్నందున నంద్యాల నీటి పారుదల సలహా మండలి సమావేశంలో చర్చించి నిర్ణయం తీసుకోవడం జరుగుతుందని తీర్మానించినట్లు కలెక్టర్ తెలిపారు. గాజులదిన్నె ప్రాజెక్టు కింద నవంబర్ 30 తేది నుండి 15 వేల ఎకరాలకు రబీ పంటలకు సాగునీరు విడుదల చేయాలని తీర్మాణించినట్లు తెలిపారు. వచ్చే మార్చి ఆఖరు నాటికి 68 చెరువులను నింపే కార్యక్రమం పూర్తి కావాలని తీర్మానించారు. సమావేశంలో ఎమ్మెల్సీ మధుసూదన్, ఆదోని సబ్ కలెక్టరు మౌర్యభరధ్వాజ్, జలవనరుల శాఖ ఎస్ ఈ బాలచంద్రారెడ్డి, హంద్రీ నీవా ఎస్ఈ రామ గోపాల్, కెసికాల్వ ఈఈ ప్రతాప్ ఈఈలు, ఎస్ఈలు ఆర్డీఓలు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## పేపర్ బ్యాలెట్ విధానం ప్రవేశపెట్టాలని కోరుతూ.. దాఖలైన వాజ్యం కొట్టివేత

**- జిల్లా కలెక్టరు రాజకుమారి గణియా**

**నంద్యాల, నవంబర్ 26, ప్రభాతవార్త ప్రతినిధిః**

భారత ఎన్నికల్లో పేపర్ బ్యాలెట్ విధానాన్ని పునఃప్రవేశపెట్టాలని కోరుతూ దాఖలైన ప్రజాహిత వ్యాజ్యాన్ని సుప్రీంకోర్టు మంగళవారం కొట్టి వేసినట్లు జిల్లా కేంద్రానికి ఉత్తర్వులు అందాయని జిల్లా కలెక్టరు జి రాజకుమారి మంగళవారం తెలిపారు. ఈ వి ఎం ట్యాంపరింగ్‌పై పిటిషనర్ డాక్టర్ కే ఏ పాల్ చేసిన వాదనలను న్యాయస్థానం తిరస్కరించిందన్నారు. పిటిషన్‌ను తిరష్కరించిన సందర్భంగా న్యాయస్థానం కీలక వ్యాఖ్యాలు చేసిందని ఎన్నికల్లో ఓడిపోయినప్పుడు మాత్రమే ఈ వి ఎంల విశ్వసనీయతను ప్రశ్నించే నాయకుల అస్థిరతను ఎత్తిచూపిందన్నారు. పిటిషనర్ వాదనల్లో ఎలాంటి మెరిట్‌ను కనుగొనలేదని, ఎన్నికల్లో ఈ వి ఎంల వ్యవస్థతో రాజకీయ పార్టీలకు ఎలాంటి ఇబ్బంది లేదని జస్టిస్ విక్రమ్ నాథ్, జస్టిస్ పి బి వరాలేలతో కూడిన ధర్మాసనం స్పష్టం చేసిందని కలెక్టర్ తెలిపారు.



## గ్రామ పంచాయతీ ఆఫీస్‌లో.. శానిటేషన్ మేస్త్రీదే.. హవా..!

- అన్ని తానై ఆఫీస్‌ను నడిపిస్తున్న పారిశుద్ధ్య కార్మికుడు
- ఏ సిబ్బంది వచ్చినా ఏ పని మీద ప్రజలు ఆఫీస్‌కు వచ్చినా ఆ పారిశుద్ధ్య కార్మికుడిని కలవాల్సిందే
- పారిశుద్ధ్య కార్మికుడి నుండి బిల్ కలెక్టర్‌గా అవతారమెత్తిన మేస్త్రీ తనయుడు




**ఆలూరు రూరల్, నవంబర్26, ప్రభాతవార్త:**

ఆలూరు పట్టణంలో గ్రామ పంచాయతీ శానిటేషన్ మేస్త్రీ తనయుడు దాదాపుగా 15 సంవత్సరాల క్రితం పారిశుద్ధ్య కార్మికుడిగా విధుల్లోకి తీసుకున్నారు. కాని ఆయన తండ్రిని అడ్డుపెట్టుకుని ఏ రోజు కూడా పొరుగు సేవలు నిర్వహించిందిలేదని తోటి కార్మికులు తెలియజేస్తున్నారు. ఇదే విషయాన్ని చాలాసార్లు శానిటేషన్ మేస్త్రీ, పంచాయతీ సెక్రటరీలకు ఫిర్యాదు చేసినా కూడా ఆయన పై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం గమనార్హం. అయితే 2012-2014 మధ్యలో బిల్ కలెక్టర్‌గా సిబ్బంది ఎవరు లేకపోవడంతో బిల్ కలెక్టర్ అసిస్టెంట్‌గా కొన్ని రోజులు విధులు నిర్వహించాలని గతంలో ఉన్న డీపీవో ఆర్డర్ ఇవ్వడంతో అప్పటి నుండి ఇప్పటి వరకు అందులోనే కొనసాగుతున్నారు. అయితే ఇందులో కొంత మందికి పన్నుల వసూళ్ల విషయంలో నిబంధనల మేరకు వసూళ్లు చేస్తున్నప్పటికి తన సొంతింటికి మాత్రం పన్నులను తక్కువగా వేసుకుని పంచాయతీ ఆదాయానికి గండి కొడుతున్నారు. ఇదే విషయం పై బిల్ కలెక్టర్ వినోద్‌ను ప్రభాతవార్త వివరణ కోరగా అయితే గతంలో పాత ఇంటి బిల్లులే ఇప్పటికి కొనసాగుతున్నాయని ఇది మేం గమనించలేదని మార్పులు చేసి నిబంధనల మేరకు ఇంటి పన్నులను వసూళ్లు చేస్తామని తెలపడం గమనార్హం. అయితే కార్యాలయానికి వచ్చే ప్రజలు ఏ ఆఫీసర్‌ను కలవాలన్నా, కార్యాలయంలో ఏ పని జరగాలన్నా శానిటేషన్ మేస్త్రీ తనయుడు, పొరుగు సేవ పద్ధతిలో విధులు నిర్వహిస్తున్న పారిశుద్ధ్య కార్మికుడిని కలవాలని లేకపోతే ఆ కార్యాలయంలో ఏ పనులు జరగవని కార్యాలయానికి వచ్చే బాధితులు ఆరోపిస్తున్నారు. అంతేకాక తండ్రిని అడ్డుపెట్టుకుని బస్టాండ్‌లో ఉన్నటువంటి గ్రామ పంచాయతీ కాంప్లెక్స్‌లో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా తనకు ఒక రూమ్‌ను కేటాయించుకుని దాన్ని అద్దెకు ఇచ్చుకున్నారు. అలాగే సంతమార్కెట్‌లో రూమ్‌లకు నిర్వహించే వేలంపాటలో శానిటేషన్ మేస్త్రీ పాల్గొనడమే కాకుండా బినామీల పేర్లతో తక్కువ ధరకే రూమ్‌లను దక్కించుకుంటున్నారు. అదికాక పంచాయతీకి సంబంధించిన స్థలాల్లో తన పలుకుబడిని ఉపయోగించి అక్రమంగా బంకులు వేయించి పంచాయతీ ఆదాయానికి గండికొడుతున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇదే విషయం పై **పంచాయతీ ఈవో ప్రభాకర్‌రావును ప్రభాతవార్త వివరణ కోరగా..** ఇలాంటి విషయాలు నా దృష్టికి రాలేదని ఎవరు ఏ ఉద్యోగం నిర్వహిస్తున్నారో నాకు తెలియదని నేను చాలా బిజీగా ఉన్నానని అలాంటివి ఏమన్నా ఉంటే త్వరలోనే సమస్యను క్లియర్ చేస్తానని నాకున్న బిజీలో ఇలాంటివి ఎక్కడ చూసుకోగలనని నిర్లక్ష్యంగా సమాధానం ఇవ్వడం ఆశ్చర్యానికి గురిచేసింది.



## మాదకద్రవ్యాల నియంత్రణకు పటిష్ట చర్యలు

**: జిల్లా సమన్వయ కమిటీ సమావేశంలో కలెక్టర్ పి.రంజిత్ బాషా**



**కర్నూలు, నవంబర్ 26, ప్రభాతవార్త :**

మాదకద్రవ్యాల నియంత్రణకు వినియోగంపై కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో మాదకద్రవ్యాల నియంత్రణ కు సంబంధించి జిల్లా సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పాఠశాలలు, కాలేజీలు, యూనివర్సిటీ ల యాజమాన్యాలు విద్యార్థులకు మాదకద్రవ్యాల వాడకం వల్ల జరిగే నష్టాలు, ప్రమాదాల గురించి విపులంగా వివరించి, వాటికి సంబంధించిన వీడియోలు ప్రదర్శించి మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని డిఇఓ, ఆర్ఐఓ , మెడికల్ కాలేజ్ ప్రిన్సి పల్, యూనివర్సిటీ అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. అన్ని విద్యాసంస్థల్లో మాదకద్రవ్యాల వినియోగానికి వ్యతిరేకంగా కమిటీలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు... వారి దృష్టికి వచ్చిన విషయాలను ఎస్పీకి తెలియజేయాలన్నారు. జిల్లాలో మిరప తదితర పంటల మధ్యలో గంజాయి సాగుకు అవకాశం ఉంటుందని, వ్యవసాయ శాఖ అధికారులు పర్యటనలకు వెళ్ళినప్పుడు తనిఖీ చేయాలని, గంజాయి సాగు గుర్తించి నట్లయితే వెంటనే విషయాన్ని జిల్లా ఎస్పీకి తెలియజేయాలని జిల్లా వ్యవసాయ అధికారిని ఆదేశించారు. జిల్లా ఎస్పీ జి.బిందుమాధవ్ మాట్లాడుతూ మత్తు పదార్థాల నివారణకు పటిష్టమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి గారు కూడా మాదక ద్రవ్యాలను పూర్తి స్థాయిలో నివారించడానికి యాంటీ నార్కోటిక్స్ ఫార్మేషన్ బిల్ ను కూడా అసెంబ్లీ సమావేశాల్లో ఆమోదించడం జరిగిందని, ఒక టోల్ ఫ్రీ నెంబర్ 1972 కూడా కేటాయించడం జరిగిందని తెలిపారు.. అంతకుముందు జిల్లా ఎస్పీ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా జిల్లాలో మత్తు పదార్థాల నివారణకు తీసుకుంటున్న చర్యలపై వివరించారు. సమావేశంలో జిల్లా పరిషత్ సీఈఓ నాసరరెడ్డి, డిటిసి శాంతకుమారి, కార్మిక శాఖ అధికారి సాంబశివరావు, జిల్లా వ్యవసాయ అధికారి వరలక్ష్మి, జిల్లా అటవీ శాఖ అధికారి శ్యామల, ఆర్ఐఓ గురువయ్య శెట్టి, జిల్లా విద్యాశాఖాధికారి శామ్యూల్ పాల్, సాంఘిక సంక్షేమ శాఖ జేడి రంగలక్ష్మి దేవి, ఔషద నియంత్రణ ఎడి రమాదేవి, మైనారిటీ సంక్షేమ అధికారి సబిహా పర్వీన్, కర్నూలు వైద్య కళాశాల ప్రిన్సిపాల్ చిట్టి నరసమ్మ, ఆర్టీసీ ఆర్ఎం శ్రీనివాసులు, ఎక్సైజ్ సూపరంటెండెంట్ సుధీర్ కుమార్, పుల్లారెడ్డి ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస రెడ్డి, క్లస్టర్ యూనివర్సిటీ, జిజిహెచ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చెంచు గూడెంలకు విద్యుత్ వెలుగులకు.. రూ.కోటి మంజూరు

**నీటి ముంపు బాదిత చెంచుడూడెంల.. 44 ఏళ్ల చీకటిని తరిమెందుకే నిదులుమంజూరు**

**నంద్యాల, నవంబరు 26, ప్రభాతవార్తప్రతినిధి**

నంద్యాల జిల్లా కేంద్రానికి 100కిలో మీటర్ల దూరంలోకృష్ణానదిఒడ్డున నల్లమల అరణ్యంలో క్రూరమృగాలు విషసర్పాల మద్య కనీసము వసతులు కరువై జీవిస్తున్న అడవి బిడ్డల (గిరిజన)చెంచులకుకు తానున్నాంటు భరోసా ఇస్తుకొత్తపల్లి మండలంసిద్దేశ్వయము జానాలడూడెం బలపాలతిప్ప చెంచుడూడెంలకు తారురోడ్డు నిర్మాణములతో పాటు విద్యుత్ వెలుగు నింపేందుకు రూ కోటి మంజూరు చేయించామని యంపి బైరెడ్డి శబరి చెప్పారు. మంగళవారము అమె డిల్లీ నుండి పోన్‌లో మాట్లాడులతూ అడవి బిడ్డలకు తారు రోడ్డు నిర్మాణమునకు రూ 4.40కోట్లు అలాగే కరెంటు ఏర్పాటుకు రూ కోటి మంజూరు చేయించామన్నారు. అడవిలో 7.10కిలో



మీటర్లదూరం తారురోడ్డు వాటివెంట విద్యుత్ స్థంబాలు వీదిదీపాల ఏర్పాటకు కేంద్ర ప్రభుత్వం ద్వారా నిదులు మంజూరు చేయించామని చెప్పారు. లాగే మంత్రి అదివాసి న్యాయమహాఅబియాన్ పథకము కింద కేంద్ర ప్రభుత్వం ద్వారా చెంచుగూడెంలో అంతర్గవీదిదీపాలు ఏర్పాటుకు మరో కోటి మంజూరు చేయించామని చెప్పారు. కరెఉంటు లోఓల్టేజి సమస్య పరిస్కార ం కోసం మండల కేంద్రమైన కొత్తపల్లెలో 33 కెవి విద్యుత్ సబ్ స్టేషన్ శివపురము గ్రామంలో 11కెవి విద్యుత సబ్‌స్టేషన్‌లు మంజూరు చేయించామని చెప్పారు. ఈ కోటి రూపాయలతో విద్యుత్ సరపసఆ మంజూరు వల్ల సిద్దేశ్వం చెంచు గూడెంలో 30కుటుంబాలు జూనాలడూడెంలో 60కుటుంబాలు మొత్తం 130 కుటుంబాల ఇళ్లలకు కరెంటు పరఫరామంజూరు చేయించామని చెప్పారు.

## శ్రీశైలం పోలిస్‌ఠాణాను.. సందర్శించిన హోంశాఖ మంత్రి



**శ్రీశైలంప్రాజెక్టు, నవంబర్26, ప్రభాతవార్త :**

నంద్యాల జిల్లా శ్రీశైలం నియేజకవర్గం, శ్రీశైలం ఒకటపట్టణ పోలిస్‌స్టేషన్‌ను మంగళవారంనాడు ఉదయం ఏపి హోంశాఖ మంత్రి వంగలపుడి అనిత సందర్శించారు. శ్రీశైలమల్లన్న దర్శనార్ధమై వచ్చిన వారు దర్శనానంతరం సందర్శించి సిబ్బంది సమస్యలపై అడిగితెలుసుకున్నారు. అదే విధంగా రద్దిరోజుల్లో శ్రీశైలంకు తరలివచ్చే వాహనా రద్ది, సాక్షిగణపతి వద్ద ట్రాపిక్ సమస్యలపై అడిగితెలుసుకున్నారు. భఖ్/థలకు కల్పించాల్సి న భద్రతపరమైన అంశాలపై తగు సూచనలు చేసారు. అనంతరం సిబ ందితో కలసి ఫోటో దిగారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు డిఎస్పి ఆర్.రామాంజీనాయక్, శ్రీశైలం, సుండిపెంట సర్కిల్ ఇన్ప్పేక్టర్‌లు ప్రసాదరావు, చంద్రబాబు, సభ్‌ఇన్స్ పేక్టర్లు, సిబ ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆరబెట్టిన ఎండు మిర్చిని తగలబెట్టిన దుండగులు..





**ఎర్రకోట(ఎమ్మిగనూరు), నవంబరు 26, ప్రభాతవార్త**

ఎంతో కష్టపడి పండించిన పంటను కోసి ఆరబెడితే తనపై కక్షతో దుండగులు ఆరబెట్టిన మిర్చిని తగలబెట్టారని రైతు శ్రీనివాసులు ఆవేదనచెందుతున్నాడు.. మండల పరిధిలోని ఎర్రకోట గ్రామానికి చెందిన రైతు శ్రీనివాసులు తన పొలంలో మిర్చి పంటను వేసాడు.. అప్పులు చేసి పంటను పండించి మిర్చిని కోసి ఆరబెట్టాడు.. మిర్చి ఎండిన తరువాత మార్కెట్ కు తరలించి విక్రయించాలని ఎంతో ఆశతో ఉన్నాడు..అయితే ఈ పంటను చూసి ఓర్వలేని కొంతమంది గుర్తు తెలియని దుండగులు ఎండిన మిర్చిని తగలబెట్టారు..దీంతో తనకు సుమారురెండు లక్షల వరకు విలువైన మిరపకాయలు పూర్తిగా కాలిపోయాయని వాపోయాడు..అగ్గితో రగులుతున్న మిర్చి పంటను చూసి రైతుశ్రీనివాసులు లబోదిబో మంటూ పోలీసులకు ఫిర్యాదు చేసాడు.. దీంతో సంఘటన స్థలాన్ని గ్రామీణ పోలీసులు పరిశీలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తామని తెలిపారు.. కాగా మండి బూడిదైన మిర్చి పంటను చూసి గ్రామ ప్రజలు తీవ్ర నిస్సా యతకు గురయ్యారు..




## హత్య కేసు కొట్టివేత....

**ఆదోనిలీగల్, నవంబర్26, ప్రభాతవార్త;** 2014లో జిల్లావ్యాప్తంగా సంచలనం సృష్టించిన మాధవకృష్ణారెడ్డి హత్య కేసును సోమవారం ఆదోని మొదటి శ్రేణి జిల్లా కోర్టు కేసును కొట్టివేసింది. 2014లో ఆర్ఎస్ పెండేకల్ రైల్వే స్టేషన్ మధ్య ఈ హత్య జరిగింది. దీంతో 2014లో తుగ్గలి పోలీస్‌స్టేషన్‌లో 158/2014గా పోలీసులు 302, 201, 109ఆర్/డబ్ల్యూ 34 ఐపీసీ సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. సుధీర్ఘ వాదోపవాదనలు విన్న తర్వాత సెకండ్ అడిషనల్ న్యాయమూర్తి పి.జె.సుధ కేసును కొట్టివేస్తూ తీర్పునిచ్చారు. ముద్దాయిల తరపున న్యాయవాది టి.మధుసూదన్ తన వాదనలను వినిపించారు.

## ఘనంగా 75వ భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

**ఆదోనిలీగల్, నవంబర్26, ప్రభాతవార్త;** భారత రాజ్యాంగం అమలు విధానంపై ప్రతిఒక్కరూ తెలుసుకోవాలని ఆర్ట్స్ కళాశాల కళాశాల ప్రిన్సిపాల్ మురళీమోహన్ సూచించారు. ఈ మేరకు ఆదోని పట్టణంలోని ఆదోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో రాజనీతిశాస్త్రం ఆధ్వర్యంలో మంగళవారం 75వ రాజ్యాంగ దినోత్సవ వేడుకలను కళాశాల ప్రిన్సిపాల్ మురళీమోహన్ అధ్యక్షతన నిర్వహించారు. విద్యార్థినీ, విద్యార్థులు రాజ్యాంగం గురించి వివరిస్తూ దాని ఔన్నత్యాన్ని గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డా.బాలస్వామి, రాజనీతి శాస్త్ర విభాగాధిపతి డా.అయ్యప్ప, అర్థశాస్త్ర విభాగాధిపతి డా.ఎం.రామకృష్ణ, చరిత్ర విభాగ అధిపతి ఎం.వెంకటరామిరెడ్డి, గోపాల్‌రెడ్డి, విరూపాక్షి, గోవిందు, నికిలల్ తదితరులు మాట్లాడుతూ ప్రతిఒక్కరూ భారత రాజ్యాంగాన్ని గౌరవించాలన్నారు. రాజ్యాంగం యొక్క విశిష్టతను తెలుసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

## డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సేవలు చిరస్మరణీయం

**బనగానపల్లె, నవంబర్26, ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణంలోని స్థానిక డీఆర్‌డీఏ వెలుగు కార్యాలయం నందు భారత రాజ్యాంగ ప్రవేశిక దినోత్సవం వేడుకలు విజయవంతంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపిడివో బి.వి.రమణ హాజరయ్యారు. ముందుగా మహాత్మా గాంధీ, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎంపిడివో రమణ మాట్లాడుతూ సుదీర్ఘంగా భారత రాజ్యాంగ ప్రవేశిక యొక్క ప్రాముఖ్యత, ఆవశ్యకత గురించి తెలిపారు. అలాగే భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్, మహాత్మా గాంధీలు దేశానికి చేసిన సేవలను కొనియాడారు. ప్రపంచ దేశాలకు ఆదర్శంగా, దిక్సూచిగా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగమని తెలిపారు. భారత రాజ్యాంగ ప్రకారం ప్రతి కుటుంబం, ప్రతి వ్యక్తి నడుచుకుంటేనే భారతదేశం అభివృద్ధిని సాధిస్తుందని, భారత రాజ్యాంగ ఫలాలను పొందాలంటే ప్రతిఒక్కరు రాజ్యాంగ బద్ధంగా నడుచుకోవాలన్నారు. మహిళల పై జరుగుతున్న హింసాత్మక సంఘటనల్లో భాగంగా బాల్య వివాహాలు అరికట్టాలన్నారు. అత్యాచారాలు, స్త్రీ, పురుషులకు సమాన భాగస్వామ్యం సమాజంలో కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం అడ్డాకుల శ్రీనివాసులు, ఏవో నాగరాజు, ఎంపిడివో కార్యాలయ సిబ్బంది, ఎన్ఆర్ఈజీఎస్ ఏపీవో రేష్మా, వెలుగు సిబ్బంది, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు, వీవోఏలు, డ్వాక్రా మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## పౌష్టికాహారాన్ని సక్రమంగా అందించండి

**- ఎంపీడీఓ వాసుదేవగుప్తా**

**గడివేముల, నవంబర్26, ప్రభాతవార్త;** అంగన్‌వాడీ కేంద్రాలకు ప్రభుత్వం సరఫరా చేసే పౌష్టికాహారాన్ని లబ్ధిదారులకు సక్రమంగా అందించాలని ఎంపీడీఓ వాసుదేవగుప్తా ఆదేశించారు. ఈ మేరకు మండలంలోని తిరుపాడు గ్రామ పంచాయతీని మంగళవారం ఎంపీడీఓ వాసుదేవగుప్తా సందర్శించారు. గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రాన్ని తనిఖీ చేశారు. స్టాక్ రిజిస్టర్‌ను పరిశీలించారు. అంగన్‌వాడీ కేంద్రానికి వచ్చే బాలింతలు, గర్భిణులకు మంచి పౌష్టికాహారం అందించాలన్నారు. విధుల పట్ల అలసత్వం వహిస్తే అంగన్‌వాడీ సిబ్బందిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనంతరం పంచాయతీలో శానిటేషన్ పనులు, పైపు లీకేజీ పనులను తనిఖీ చేశారు.

## దారికి మధ్యలో ఉన్న స్తంభాన్ని మార్చండి

**- విద్యుత్ ఏఈ ఓబుళమ్మకి వినతిపత్రం అందజేసిన కాలనీవాసులు**

**హోళగుంద, నవంబర్26, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన హోళగుందలోని 7వ వార్డు బీసీ కాలనీ నందు ప్రస్తుతం ఉన్న విద్యుత్ స్తంభం పూర్తిగా శిథిలావస్థకు చేరిందన్నారు. ఈ విద్యుత్ స్తంభం వల్ల కాలనీలో రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఈ విద్యుత్ స్తంభం రోడ్డుకు మధ్యలో ఉందని ఈ విద్యుత్ స్తంభం మార్చి నూతన విద్యుత్ స్తంభం ఏర్పాటు చేసే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు. ప్రస్తుతం 7వ వార్డు బీసీ కాలనీ నందు నూతన సీసీ రోడ్డు పనులు జరుగుతున్నాయని కావునా త్వరితగతిన విద్యుత్ స్తంభాన్ని మార్చే విధంగా చర్యలు చేపట్టాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో శశికుమార్, రారవి సిద్దు, కోనేరు సిద్దప్ప, గోవిందు, బాబన్న, పక్కీరప్ప తదితరులు పాల్గొన్నారు.

## వెల్దుర్తిలో ఘనంగా హనుమద్ వ్రతం

**- పురవీధుల్లో సీతారామలక్ష్మణ,హనుమంతుని ఉత్సవ విగ్రహాలతో హనుమాన్ శోభాయాత్ర...**

**వెల్దుర్తి,నవంబర్26,ప్రభాతవార్త :** వెల్దుర్తి పట్టణ సమీపంలోని జాతీయరహదారి ప్రక్కన వెలసిన అభయాంజనేయ భారీ విగ్రహం వద్ద ఆలయంలో మంగళవారం శ్రీ హనుమాన్ విగ్రహ వ్యవస్థాపకులు గురుస్వామి రామాంజనేయులు,గ్రామపెద్దల ఆధ్వర్యంలో హనుమద్ వ్రతంను అశేష భక్త జనుల నడుమ ఘనంగా నిర్వహించారు.వేకువ జాముననే గణపతిపూజ,పుణ్యాహవాచనంతో పాటు ఆంజనేయ స్వామికి పంచామృత అభిషేకం,హోమంను జరిపించారు.అన్నమయ్య సేవా ట్రస్టు కోఆర్డినేటర్ శ్రీనివాసరెడ్డి బృందంచే శ్రీ హనుమాన్ చాలీసా27 సార్లు పారాయణం చేశారు.దాత కె.సోమయ్య ఆచారి దంపతులు హోమం పూజల్లో పాల్గొన్నారు.అల్లుగుండుకు చెందిన దాత గజ్జి వెంకటేశ్వర్లు భక్తులకు అన్నదానం ఏర్పాటుచేయించారు.దాత వెల్దుర్తి బొరుగులబట్టి పెద్దయ్య రాత్రి అల్పాహారం ఏర్పాటుచేశారు. ఇంజనీరింగ్ విద్యాసంస్థల చైర్మెన్ డాక్టర్.కెవి.సుబ్బారెడ్డి,ఐఆర్‌సిఎస్ జిల్లా నాయకులు డాక్టర్. రఘునాథరెడ్డి,డాక్టర్.శ్రీనివాసులు ఈ హనుమద్ వ్రతానికి హాజరై ప్రత్యేక పూజలు జరిపించారు. మాజీ ఎంపిపి యల్.ఇ.జ్ఞానేశ్వర్‌గౌడ్,శ్రీవిద్యానికేతన్ విద్యాసంస్థల నిర్వాహకులు జి.రమణాచలం తదితరులు స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం రాత్రి వెల్దుర్తి పట్టణ పురవీధుల్లో సీతారామలక్ష్మణులు,ఆంజనేయస్వామి ఉత్సవవిగ్రహాలను రథంపై కూర్చొబెట్టి,రథం ముందు జై శ్రీరాం అంటూ నినాదాలు చేస్తూ ,దేవతామూర్తులు,హనుమాన్ వేషధారణలతో చిన్నారుల నృత్యాలు, మేళతాళాలలతో శోభాయాత్ర చేశారు.ఈ యాత్ర ఆంజనేయస్వామి ఆలయం వద్దకు చేరుకుంది.ఈ కార్యక్రమంలో జిల్లాలోని ఆధ్యాత్మిక గురువులు బొమ్మిరెడ్డిపల్లి భీమలింగేశ్వరస్వామి ఆలయ కమిటీ చైర్మెన్ లక్ష్మీరెడ్డి,బిజెపి నాయకురాలు శాంతి,మహిళలు,గ్రామపెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## కార్తీకమాసం కడపటి సోమవారం సందర్భంగా భక్తులకు అన్నదాన వితరణ

**- బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ బీవీ సుబ్బారెడ్డి**

**బనగానపల్లెరూరల్, నవంబర్26, ప్రభాతవార్త:** కార్తీకమాస కడపటి సోమవారాన్ని పురస్కరించుకుని మండల పరిధిలోని యాగంటిపల్లె రహదారిలో గల బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ బీవీ సుబ్బారెడ్డి యాగంటికి వెళ్లే భక్తులకు అన్నదాన వితరణ గావించారు. ఈ సందర్భంగా బీవీ సుబ్బారెడ్డి మాట్లాడుతూ తాను విరాళంగా ఇచ్చిన 30 సెంట్ల స్థలంలో ప్రతి సంవత్సరంలాగానే కార్తీక, మాఘమాసాల్లో శివభక్తులకు శివారాధన చేస్తూ, యాగంటి క్షేత్రానికి దర్శించుకొనుటకు వచ్చు యాత్రీకులకు కమిటీ శక్తివంచన మేరకు అన్నదానం గావించడం జరిగిందన్నారు. అదే విధంగా ఈ కార్తీక కడపటి సోమవారం రోజున మేమందరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొనడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో బీవీ సుబ్బారెడ్డి సతీమణి సుశీలమ్మ, శివదీక్ష మాలాధారులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## పకృతి వైపరీత్యాల నుండి కాపాడుకోండి

**కోవెలకుంట్ల , నవంబరు 26,ప్రభాతవార్త :** రబీల సీజన్‌లో సాగు చేసిన పంటలకు ప్రదాని పసల్‌బీమా యోజన పథకము కింద నమోదు చేసుకుని పకృతి వైపరీత్యాల నుండి బయట పడాలని ఎఓ నిరంజన్ కోరారు పొలంబడి కార్యక్రమంలో బాగంగా మంగళవారము మండల పరదిలోని చిన్న, పెద్ద కొప్పెర్ల గ్రామాల్లో పొలం బడి కార్యాక్రమంగా నిర్వహించారు. ఇందులో జొన్న ,శనగ, మొక్క జొన్న రైతులకు పలుసలహాలు సూచనలు ఇచాట్చరు.

## పొలం పిలుస్తోంది కార్యక్రమం

**బనగానపల్లెరూరల్, నవంబర్26, ప్రభాతవార్త:** బనగానపల్లె మండల పరిధిలోని పసుపల, పాతపాడు గ్రామాల పంచాయతీల పరిధిలో రైతు సేవా కేంద్రం, వ్యవసాయ సహాయకుల ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఇందులో భాగంగా మండల వ్యవసాయాధికారి సుబ్బారెడ్డి మాట్లాడుతూ రాబోయే రెండు రోజుల్లో తుఫాన్ ప్రభావంతో వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలియజేశారు. అలాగే అధిక వర్షాల వల్ల పంటలు నష్టపోకుండా తీసుకోవాల్సిన తగు జాగ్రత్తలను రైతులకు వివరించారు. అదే విధంగా జొన్న పంటకు ఇన్సురెన్స్ చేయించుకోవాలని తెలిపారు. మొక్కజొన్న పైరులో తీసుకోవాల్సిన పలు సస్యరక్షణ చర్యల పై రైతులకు క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ, అనుబంధశాఖల అధికారులు, వ్యవసాయ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 75వ రాజ్యాంగ అవతరణ దినోత్సవం

**కొలిమిగుండ్ల, నవంబర్26, ప్రభాతవార్త:** కొలిమిగుండ్ల మండల కేంద్రంలోని మండల అభివృద్ధి కార్యాలయంలో ఎంపిడివో ప్రసాదరెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం 75వ రాజ్యాంగ అవతరణ దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడివో ప్రసాదరెడ్డి మాట్లాడుతూ రాజ్యాంగ రూపకర్త డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అలాగే రాజ్యాంగ పరిరక్షణ ప్రతిజ్ఞను పంచాయతీ కార్యదర్శులతో కలిసి ఎంపిడివో ప్రసాదరెడ్డి చేయించారు.

## ఘనంగా రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

**ఆదోని,నవంబరు 26,ప్రభాతవార్త :** పట్టణంలోని సబ్ కలెక్టర్ కార్యాలయం,తహశీల్దార్ కార్యాలయాల్లో రాజ్యాంగ దినోత్సవ వేడుకలు వేరువేరుగా ఘనంగా నిర్వహించారు. సబ్ కలెక్టర్ కార్యాలయంలో కార్యాలయపు పరిపాలనాధికారి కె వసుంధర,తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ శివరాముడులు రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఉప తహశీల్దార్లు జె బాబు,రాఘవేంద్ర,వినీత్,డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ సర్వేయర్ వేణు సూర్య,డివైఎస్ఓ విష్ణులక్ష్మీజి,సీనియర్ సహాయకులు రామచంద్ర,రాజశేఖర్,లక్ష్మయ్య,జూనియర్ సహాయకులు మల్లికార్జున,నిర్మల,సిబ్బంది,తహశీల్దార్ కార్యాలయంలో ఉప తహశీల్దార్లు వలిభాష,గుండాల్ నాయక్,గాయత్రీ,పెద్దయ్య,సీనియర్ సహాయకులు, గ్రామ రెవెన్యూ అధికారులు,కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మండల మహిళా సంఘాల బలోపేతానికి కృషి చేస్తా

**: మండల అధ్యక్షుడు శివప్రసాద్‌రెడ్డి**



**ఆత్మకూరు,నవంబర్26,ప్రభాతవార్త:** మహిళా సంఘాల అభివృద్ధికి స్వశక్తిగా ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా పొదుపు మహిళా సంఘాల బలోపేతానికి కృషి చేస్తానని శ్రీశైలం నియోజకవర్గం ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి తెలిపారు. మంగళవారం వేల్పనూరులో ఎంఎల్ఏ నివాసంలో ఆత్మకూరు మండల సమైఖ్య నూతన కమిటి సభ్యులు ఎంపిక కావడంతో మండల అధ్యక్షుడు శివప్రసాద్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డికి మహిళలు పూలమాలలు, శాలువలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మహిళా సమైక్య సంఘం అధ్యక్షురాలు, ఉపాధ్యాక్షురాలు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో పొదుపు గ్రూపులను అభివృద్ధి చేసే విదంగా పాటుపడతామని అన్నారు. పొదుపు మహిళలకు అందించే బ్యాంకు రుణాలు, సబ్సిడి రుణాలు ఎన్‌టిఆర్ భరోసా రుణాలు, పావులవడ్డీ తదితర సంక్షేమ ఫథకాలను మహిళ సంఘాలకు చేరవేసే విదంగా ముందు ఉంటామని అన్నారు. మాపై నమ్మకం ఉంచి కమిటిలో అవకాశం కల్పించిన శ్రీశైలం నియోజకవర్గం ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డికి, మండల అధ్యక్షుడు శివప్రసాద్‌రెడ్డిలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఏపిఎం ఉమామహేశ్వరమ్మ, పొదుపు సంఘాల మహిళ మండల అధ్యక్షురాలు అనసూయమ్మ, ఉపాధ్యాక్షురాలు మల్లికమ్మ, కార్యదర్శి శిరిష, ట్రెజరర్ భ్రమరాంభిక, పొదుపు సంఘాల మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమాన్ని మరిచిన కేంద్రంపై పోరాడుదాం

**- అఖిలభారత రైతు కూలీ సంఘం నాయకులు**

**కౌతాళం, నవంబర్26, ప్రభాతవార్త;** సంక్షేమాన్ని మరిచి ప్రజా, రైతు, కర్షక వ్యతిరేక విధానాలను అవలంభిస్తున్న కేంద్ర ప్రభుత్వంపై పోరాడాలని అఖిలభారత రైతు కూలీ సంఘం నాయకులు అన్నారు. ఈ మేరకు మంగళవారం వారు కౌతాళంలో కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశరు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా 500 జిల్లాలోనూ నిరసనల వెల్లువ కొనసాగుతుందన్నారు. గత పది సంవత్సరాల నుంచి కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్లకు రూ.19.28 లక్షల కోట్లు రుణమాఫీ పన్ను రాయితీ, ప్రోత్సాహాల పేరుతో ప్రజల ధనాన్ని దోచి పెట్టిందన్నరు. నాలుగు లేబర్ కోడ్‌లను వెంటనే రద్దు చేయాలన్నారు. కనీస వేతనం నెలకు రూ.26 వేలు నిర్ణయించి అమలు చేయాలన్నారు. విశఖ స్టీల్ ప్రయివేటీకరణను ఆపాలన్నారు. కాంట్రాక్ట్ కార్మికులను రెగ్యులర్ చేయాలన్నారు. కరువు మండలాలుగా ప్రకటించి ఎకరానికి రూ.20 వేలు నష్టపరిహారం అందించాలన్నారు. కార్పొరేట్ పన్ను 32 శతం పెంచాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు నాగేంద్రప్ప, జగదీష్, ఖాదర్, రమేష్, అక్రమ్, ఈరన్న, బసవ, ఎల్లప్ప తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిఒక్కరూ టీడీపీ సభ్యత్వం పొందాలి

**- సభ్యత్వం పొందిన వారికి పార్టీ అండగా ఉంటుంది**

**- టీడీపీ పట్టణాధ్యక్షులు కాశీ విశ్వనాథ్**

**కౌతాళంరూరల్, నవంబర్26, ప్రభాతవార్త;** ప్రతిఒక్కరూ టీడీపీ సభ్యత్వం పొందాలని, సభ్యత్వం పొందిన వారికి పార్టీ అండగా ఉంటుందని టీడీపీ పట్టణాధ్యక్షులు కాశీ విశ్వనాథ్ అన్నారు. ఈ మేరకు మంగళవారం టీడీపీ జిల్లా అధ్యక్షులు పాలకుర్తి తిక్కారెడ్డి ఆదేశాల మేరకు సభ్యత్వం నమోదు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. రూ.100 సభ్యత్వంతో రూ.5 లక్షల ప్రమాదబీమా, సాధారణ మరనానికి రూ.10 వేలు ఆర్థి సాయం అందుతుందన్నారు. కార్యకర్తల కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందన్నారు. ప్రజలందరూ టీడీపీ సభ్యత్వం పొందేందుకు ముందుకు రావాలన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ ఎస్సీ సెల్ జిల్లా కార్యదర్శి రాజబాబు, టీడీపీ బీసీ సాధికారిక రాష్ట్ర సభ్యులు సిద్ధ, టీడీపీ మైనార్టీ సెల్ జిల్లా కార్యదర్శి రహిమాన్, గిడ్డయ్య, శివ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా టిటిడి ధార్మిక కార్యక్రమాలు

**ప్యాపిలి నవంబరు26(ప్రభాతవార్త):** ప్యాపిలి పట్టణంలోని శ్రీలక్ష్మి చెన్నకేశవస్వామి ఆలయంలో మంగళవారం టిటిడి ఆధ్వర్యంలో ధార్మిక కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా దార్మిక ప్రవచకులు డాక్టరు తోగట సురేష్‌బాబు మాట్లాడుతూ చతుర్విధ పురుషార్థాల సాధనకు, ఉపాసనకు కార్తీక మాసం అనుకూలమైనదని తెలిపారు. నాలుగు రోజుల పాటు ధార్మిక కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానాల హిందూ ధర్మ ప్రచార పరిషత్ జిల్లా శాఖ కార్యనిర్వహకులు డాక్టరు మల్లు వెంకటరెడ్డి మాట్లాడుతూ ఆచారాలు ప్రకృతితో ముడి పడి ఉంటాయని గుర్తు చేశారు. ఆధ్యాత్మిక ప్రవచనాల వల్ల మానసిక ప్రశాంతత లభించడంతో పురాణాలకు సంబంధించిన జ్ఞనం పెరుగుతుందని, హిందూ ధర్మాల పరిరక్షణ ప్రతి వ్యక్తి కృషి చేయాలని, నాలుగు రోజుల పాటు నిర్వహించే ధార్మిక కార్యక్రమాలకు ప్రజలు పాల్గోనాలని కోరారు. మొదటి రోజు కార్తీకమాసం విశిష్టతపై ప్రవచించారు. ఈ కార్యక్రమంలో ధర్మ ప్రచారమండలి సభ్యులు దేవి దయానందసింగ్, అన్నపూర్ణ సమేత శ్రీఈశ్వరస్వామి దేవస్థానం నిర్వహకులు కంచి నరేష్‌కుమార్, ఎం.రామాంజనేయులు, రంగనాథ్, కె.లక్ష్మిరంగయ్యశెట్టి, అంకాల పరమేశ్వరి దేవస్థానం అధ్యక్షులు గోపాల్‌రెడ్డి, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## కరువు నివేదిక వివరాలు ప్రదర్శన

**కౌతాళం, నవంబర్26, ప్రభాతవార్త;** ఖరీఫ్-2024కు సంబంధించిన కరువు నివేదిక రైతుల వివరాలను రైతు సేవా కేంద్రాల్లో ప్రదర్శించినట్లు మండల వ్యవసాయాధికారి శేషాద్రి తెలిపారు. ఈ మేరకు మంగళ వారం ఆయన మాట్లాడుతూ రైతులందరూ వాటిని సరి చూసుకోవాలని సూచించారు. ఏవైనా తప్పిదాలు ఉంటే వెంటనే స్థానిక రైతు సేవా కేంద్రం సిబ్బందికి తెలియజేయాలన్నారు. ఈ క్రాప్ బుకింగ్, ఈకేవైసీ చేసుకున్న ప్రతిరైతుకు పంట నష్టపరిహార జాబితాలో పేరు నమోదు అయినట్లు తెలిపారు.

## నేలబెలుం హుండీ ఆదాయం రూ.48వేలు

**కొలిమిగుండ్ల, నవంబర్26, ప్రభాతవార్త:** కొలిమిగుండ్ల మండల పరిధిలోని బందార్లపల్లె దగ్గర ఉన్న శ్రీ నేలబెలుం మల్లేశ్వరస్వామి దేవస్థానంలో హుండీ లెక్కింపును ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. హుండీ మొత్తం లెక్కించగా రూ.48వేలు ఆదాయం వచ్చినట్లు ఆలయ కమిటీ సభ్యులు నాగ మల్లేశ్వరరెడ్డి, యాతం చంద్రహాస్‌రెడ్డి, గంగిరెడ్డి, డాక్టర్ రఘు, చిన్న కుళాయిరెడ్డి, గోపాల్‌రెడ్డి, శంకర్, కమిటీ సభ్యులు తెలియజేశారు.

## బాక్సింగ్ పోటీలో డిపాల్ విద్యార్థికి సిల్వర్ మెడల్

**ఆత్మకూరు,నవంబర్26,ప్రభాతవార్త:** మచిలీపట్నంలో జరిగిన బాక్సింగ్ రాష్ట్ర స్థాయి పోటీలో డిపాల్ స్కూలు విద్యార్థి మోహన్ కృష్ణసాయి సిల్వర్ మెడల్ సాధించారని డిపాల్ స్కూలు ప్రిన్సిపల్ పాధర్ షిన్స్, వైస్ ప్రిన్సిపల్ ఫాదర్ వినిత్‌లు పేర్కొన్నారు. మంగళవారం డిపాల్ స్కూలులో విద్యార్థి మోహన్ కృష్ణసాయిని, బాక్సింగ్ కోచ్ ఉపేంద్రలను అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అండర్ 14 విభాగంలో ఉమ్మడి కర్నూలు జిల్లాకు ప్రాతినిద్యం వహించి రాష్ట్ర స్థాయిలో పోటీలో 46, 48కేజిల విభాగంలో సిల్వర్ మెడల్ సాధించడం శుభదాయకమన్నారు. ఆత్మకూరు చరిత్రలో బాక్సింగ్‌లో రాష్ట్రస్థాయి పోటీలో ఇంత వరకు ఎవరు కూడా సిల్వర్ మెడల్ సాధించలేదన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవం



**ఆళ్లగడ్డ, నవంబర్ 26, ప్రభాతవార్తః** 75వ రాజ్యాంగ దినోత్సవం పురస్కరించుకొని ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ అన్ ఎయిడెడ్ స్కూల్స్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్ ఆళ్లగడ్డ ఆధ్వర్యంలో మంగళవారం పట్టణంలోని ప్రజ్ఞా జూనియర్ కళాశాలలో భారత మాత, రాజ్యాంగం చిత్రపటం, డా.బిఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు.ఈ కార్యక్రమానికి సభాధ్యక్షులు ఆళ్లగడ్డ తాలూక ప్రైవేట్ పాఠశాలల యాజమాన్య సంఘం అధ్యక్షులు అమీర్ బాషా ముఖ్య అతిథులు ఐదవ అదనపుజిల్లా న్యాయమూర్తి ఆర్‌వివిఎస్ మురళీ కృష్ణ, విశ్రాంతి జిల్లాన్యాయమూర్తి కాశీబట్ల శివప్రసాద్, ప్రజ్ఞా విద్యాసంస్థల చైర్మన్ హేమలతారెడ్డిలు హాజరయి మాట్లాడుతూ భారత రాజ్యాంగ రూప శిల్పి డా.బిఆర్ అంబేద్కర్ కృషిని కొనియాడారు. ప్రతి ఒక్కరు వారి ధర్మాన్ని చక్కగా నిర్వర్తించి రాజ్యాంగ స్ఫూర్తిని కొనసాగించి దేశ అభ్యున్నతికి కృషిచేయాలని వారు కోరారు. అనంతరం అమీర్ బాష, స్కూల్ యాజమాన్యం ముఖ్య అతిథులను శాలువలతో ఘనంగా సన్మానించారు.

## రాజ్యాంగ పరిరక్షణ మనందరి బాధ్యత..

**-రావూస్ కళాశాలలో ఘనంగా రాజ్యాంగ ఆమోద దినోత్సవం..**



**ఎమ్మిగనూరు, నవంబరు 26, ప్రభాతవార్త :** అణగారిని వర్గాలకు భారత రాజ్యాంగం రక్షణ కవచం లాంటిందని, ముఖ్యంగా రాజ్యాంగ పరిరక్షణ మనందరి బాధ్యత తీసుకోవాలని పట్టణబార్ అసోసియేషన్ అధ్యక్షులు గురురాజారావు, కళాశాల సీఈవో తిరుమల రెడ్డిలు అన్నారు.. మంగళవారం పట్టణంలోని రావూస్ కళాశాలలోభారత రాజ్యాంగ 75వ ఆవిర్భవ దినోత్సవాన్ని రావూస్ డిగ్రీ కళాశాల సీఈవో తిరుమలరెడ్డి అధ్యక్షతన బి.ఎ ఆర్ట్స్ విభాగపులో నిర్వహించారు..ముందుగా భారత రాజ్యాంగ రూపకర్త డాక్టర్ బిఆర్.అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళలర్పించారు.. అనంతరం జరిగినకార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన గురురాజారావు మాట్లాడుతూ భారత రాజ్యాంగం ప్రపంచ రాజ్యాంగాలన్నింటిలో అతి పెద్ద రాజ్యాంగమని,దీనిని తయారు చేయడానికి ఒక రాజ్యాంగ పరిషత్తు ఏర్పాటు చేసి 1946లో జరిగిన రాజ్యాంగ పరిషత్ నిర్ణయం మేరకు 1947 ఆగస్టు 29న రాజ్యాంగానన్ని తయారు చేసేందుకు ముసాయిదా కమిటీనీ ఏర్పాటు చేసి దానికి అధ్యక్షులుగా డాక్టర్ బిఆర్.అంబేద్కర్‌ను నియమించారన్నారు..దీంతో ప్రపంచంలోని అన్ని దేశాల రాజ్యాంగాలను పరిశీలించిన రెండు సంవత్సరాల, 11నెలలు, 18 రోజుల పాటు ఈ రాజ్యాంగాన్నిఅంబేద్కర్ నేతృత్వంలో రచించి 1949 నవంబరు 26న రాజ్యాంగ పరిషత్తుకు సమర్పించినట్లు ఈ దినంనే భారత ప్రభుత్వం రాజ్యాంగదినోత్సవంగా ఏర్పాటు చేసారని విద్యార్థులకు గుర్తు చేసారు..ఈ కార్యక్రమంలో కళాశాల సీఓఓసుజనారెడ్డి, ప్రిన్సిపల్ ఇర్ఫాన్, ప్రొగ్రాం ఇంచార్జీ విజయకుమార్, పాల్‌రాజ్, అధ్యపకులు గోరంట్ల, నరసింహులు, అన్నపూర్ణ, రామకృష్ణ,వెంకటేశ్వర్లు, నందిని, నూర్‌బాష, వెంకట్ సంపత్, శృతిప్రియ, సంధ్య, ధనుంజయ, గోవిందు, తదతరులు పాల్గొనా న్నరు..

## ముఖ్యమంత్రి చంద్రబాబుతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం..!

**- వైకుంఠం శివప్రసాద్,జ్యోతి దంపతులు**



**ఆలూరు,నవంబరు 26,ప్రభాతవార్త :** రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి వైకుంఠం శివప్రసాద్,వైకుంఠం జ్యోతి దంపతులు అన్నారు. మంగళవారం పట్టణంలోని వారి స్వగృహంలో మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ప్రతిఒక్క కార్యకర్త చురుగ్గా పాల్గొని సభ్యత్వ నమోదును వేగవంతం చేయాలన్నారు. తెదేపా కార్యకర్తలు,అభిమానులకు దురదృష్టవశాత్తు ఏదైన ప్రమాదం జరిగితే రూ.5లక్షలు ఇవ్వడం జరుగుతుందని అలాగే సహజమరణం అయితే రూ.2లక్షలు ఇవ్వడం జరుగుతుందన్నారు. కార్యకర్త మరణిస్తే మట్టి ఖర్చుకు రూ.10వేలు ఇవ్వడం జరుగుతుందన్నారు. కావున తెదేపా నాయకులు,కార్యకర్తలు ఈ సభ్యత్వ నమోదు చేసుకోవాలని కోరారు. అలాగే నియోజకవర్గంలోని అన్ని మండలాల నుండి తెదేపా నాయకులు,కార్యకర్తలు పెద్దసంఖ్యలో తరలివచ్చి వైకుంఠం దంపతులను పూలమాల,శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## చిన్నవంగలి బాధిత కుటుంబానికి న్యాయం జరిగేలా చుస్తాం

**ఆళ్లగడ్డ, నవంబర్ 26, ప్రభాతవార్తః** ఈనెల 12న జరిగిన సంఘటనలో చిన్నవంగలి బాధిత కుటుంబానికి నా న్యాయం జరిగేలా చుస్తామని కాంగ్రెస్ పార్టీ కో-ఆర్డినేటర్ బరుగొడ్ల వుశేన్‌బాషా తెలిపారు. మంగళవారం కాం గ్రెస్ పార్టీ నాయకులు చిన్నవంగలి గ్రామంలోని బాధితులను పరామర్శించి వారి న్యాయం జరిగేంతవరకు తోడుగా ఉంటామని ధైర్యం ఇచ్చారు. అలాగే సంఘటన జరిగిన రాఘవేంద్ర సూ క్ల్ యాజమాన్యంతో మాట్లాడి ఘటనపై ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరించడం సరికాదని సంఘటన జరిగిన వెంటనే ఫిర్యాదుచేయాల్సిన బాధ్యత స్కూల్ యజమాన్యాలకు ఉందన్నారు. అనంతరం చాగలమర్రి పోలీస్‌స్టేషన్‌కు వెళ్లి కేసు వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ స్కూల్‌లో పాపపై అఘాయిత్యం జరగడం చాల బాధకరమైన విషయమని చిన్నారి తల్లిదండ్రులు న్యాయం కోసం ఎదురుచుస్తుండగా వారు డబ్బుల కోసం రాజీపడ్డారని అబాండాలు వేయడం సరికాదన్నారు. కొందరు బాధితులను బెదిరించి భయాందోళనకు గురిచేస్తున్నారని అలాంటి వారిని ఎదిరించి బాధితులకు న్యాయం జరిగేవరకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని ఆయన తెలిపారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయకులు శంషుల్ హాగ్, చాగలమర్రి మండల నాయకులు మహమ్మద్ గౌస్, శిరివెళ్ళ మండల నాయకులు సలీం తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో స్వచ్ఛందంగా ప్రజలు టిడిపి సభ్యత నమోదు చేసుకుంటున్నారు

**- టిడిని నాయకులు లాయర్ కృష్ణారెడ్డి**

**బండిఆత్మకూరు, నవంబర్ 26, ప్రభాతవార్తః** తెలుగుదేశం పార్టీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హయాంలోనే అన్నివర్గాలకు అభివృద్ధి జరుగుతుందని టిడిపి నాయకులు లాయర్ కృష్ణారెడ్డి అన్నారు. మండలంలోని సంతజూటూరు గ్రామంలో జోరుగా టిడిపి సభ్యత నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా టిడిపి నాయకులు లాయర్ కృష్ణారెడ్డి, మాజీ సర్పంచ్ సత్యరాజు, బూత్ కన్వీనర్ చాంద్‌బాషలు మాట్లాడుతూ గ్రామంలో టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టామని గ్రామాల్లో ప్రజలు పార్టీపై అభిమానంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మీద నమ్మకంతో స్వచ్ఛందంగా ముందుకు వచ్చి సభ్యత్వం తీసుకుంటున్నారని ఆనందం వ్యక్తం చేశారు. రూ.100లతో సభ్యత్వం తీసుకుంటే రూ.5 లక్షల ప్రమాద భీమా వర్తిస్తుందని పేద, బడుగు, బలహీనవర్గాలకు ఎల్లప్పుడు టిడిపి అండగా ఉంటుందని తెలిపారు. భవిష్యత్తులో తెలుగుదేశం పార్టీ బిసిలకు, ఎస్సీలకు, ఎస్టీలకు, మైనార్టీలకు, మహిళలకు రైతులకు భరోసా కల్పిస్తుందన్నారు. ఈకార్యక్రమంలో సీనియర్ టిడిపి నాయకులు ముమ్మడి నాగేంద్రారెడ్డి, భూమా బైరెడ్డి, యలగల తిరుపాలు, యలగల చిన్నస్వామి, మౌలిష్‌రెడ్డి, జగన్, ఎర్రన్న, భాస్కర్‌రెడ్డి, పాల నాగిరెడ్డి, రాఘవ, రమేష్, మాదిగ సుధాకర్, శ్రీనివాసులు, అన్నెపోగు సుబ్బరాయుడు, బారెడ్డి శంకర్‌రెడ్డి, బారెడ్డి రామకృష్ణారెడ్డి, ముమ్మడి భాస్కర్‌రెడ్డి, వారపాకు రమణ, బోయ మధు, బాలయ్య, గిడ్డ బాష, అబ్దుల్ రహిమాన్, అబ్దుల్ రహిమాన్, దొంతు రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్‌కు నివాళులు అర్పించిన దళిత సంఘాలు

**వెల్దుర్తి,నవంబర్26,ప్రభాతవార్త :** వెల్దుర్తి పట్టణంలోని పాతబస్టాండ్‌లో ఉన్న డాక్టర్.బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి దళిత సంఘాల నాయకులు మాలమహానాడు,ఏపిఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో మంగళవారం వేర్వేరుగా పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా వారు రాజ్యాంగనిర్మాత అంబేద్కర్‌ను స్మరించుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అందరికోసం రాజ్యాంగం రచించిన మహానేత అంబేద్కర్ అన్నారు.మాలమహానాడు నాయకులు వీరభద్రుడు,రంగస్వామి,ఏపి ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు దాదిపోగు నవీన్ తదితరులు పాల్గొన్నారు.

**-మాలమహానాడు ఆధ్వర్యంలో అంబేద్కర్‌కు నివాళులు..:** మాలమహానాడు ఆధ్వర్యంలో వెల్దుర్తి పాతబస్టాండ్‌లో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి రాజ్యాంగ దినోత్సవం పురస్కరించుకొని పూలమాల వేసి నివాళులు అర్పించారు.మాలమహానాడు జిల్లా అధ్యక్షులు నూకల శ్రీనివాసులు,ఉద్యోగసంఘం జిల్లా అధ్యక్షులు ఆంజనేయ్య,జిల్లా యువత అధ్యక్షులు కర్ణ,నాయకులు మోహన్,మధుశేఖర్, గురుస్వామి, మనోహర్,మాధవస్వామి,యల్.రంగస్వామి,యల్.మధు తదితరులు పాల్గొన్నారు.

## సభ్యత్వ నమోదులో దూసుకుపోతున్న తెదేపా

**మద్దికెర,నవంబరు 26,ప్రభాతవార్త**

మండల కేంద్రమైన మద్దికెరలో తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన తెదేపా సభ్యత్వాల నమోదు కార్యక్రమం శరవేగంగా దూసుకుపోతుందని మండల ఎస్‌సి సెల్ విఠోబా అన్నారు. ఈ సందర్భంగా ఆయన మంగళవారం మాట్లాడుతూ కెఈ శ్యాంబాబు ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. కుల,మత,లింగ,వర్గ బేధాలకు అతీతంగా తెదేపా సభ్యత్వాలు అతి తక్కువ కాలంలోనే మండలంలో మొదటి స్థానంలో ఉందన్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా ప్రెసిడెంట్ గద్దం రామాంజనేయులు,భాష,హనుమేష్,బాలాజీ,దేవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## ఆలూరు నియోజకవర్గంలోని పలు అంశాలను కలెక్టర్,మంత్రి దృష్టికి తీసుకెళ్లిన ఎమ్మెల్యే..!

**ఆలూరు,నవంబరు 26,ప్రభాతవార్త**

ఆలూరు నియోజకవర్గంలోని పలు అంశాలను జిల్లా కలెక్టర్ రంజిత్‌భాషా,జిల్లా మంత్రి టీజీ భరత్‌ల దృష్టికి తీసుకెళ్లినట్లు ఆలూరు ఎమ్మెల్యే విరుపాక్షి తెలిపారు. మంగళవారం కర్నూలులో జరిగిన ఐఏబి సమావేశంలో ఎమ్మెల్యే విరుపాక్షి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కురుకుంద గ్రామ ప్రజల నీటి కష్టాలు తీర్చడం కోసం హెబ్బటం నుండి కురుకుందకు రూ.30లక్షలతో కూడిన కాపీని కలెక్టర్‌కు ఇవ్వడం జరిగిందన్నారు. ఎల్ఎల్‌సి కాలువకు ఏప్రిల్ 15వరకు సాగునీటికి నీరు ఇవ్వాలని,ఎల్ఎల్‌సి కాలువ డిస్ట్రిబ్యూటర్లను,రోడ్లను మరమత్తులు చేయాలని,ఎల్ఎల్‌సి కాలువ పక్కనే ప్రవహిస్తున్న గజ్జహళ్లి గ్రామానికి తాగునీటి కష్టాలు చవి చూస్తున్నారన్నారు. వాళ్ల దాహార్తిని తీర్చాలంటే ఎల్ఎల్‌సి కాలువ నుండి ఎస్ఎస్‌ట్యాంకును మరమత్తులు చేసి మరింత నీటి సామర్థ్యం పెంచి నీరు నింపాలన్నారు. చింతకుంట,బాపురం,విరుపాపురం,సమ్మతగేరి,హెబ్బటం,ఎస్ఎస్ ట్యాంకులను మరమత్తులు చేసి ఆ ట్యాంకులను మరింత నీటి సామర్థ్యాన్ని పెంచాలన్నారు. ఆలూరులో ఉన్న చెరువు అన్యాక్రాంతమైన చెరువును పరిరక్షించి చెరువు పూడికతీసి ఆ చెరువుకు బాపురం ద్వారా లేక హంద్రీనీవా ద్వారా పైపులైన్ వేసి చెరువు నింపాలన్నారు.

## విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌ను కలిసిన బుడగజంగం నాయకులు

**నంద్యాల హాస్పటల్ నవంబర్ 26,ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఎంతో కాలంగా నిలిచి పోయిన బుడగ జంగం సమస్యలను వెంటనే పరిష్కారించాలని ఆంధ్రప్రదేశ్ బేడ బుడగ జంగం నాయకులు ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ను కలిసి వినతి పత్రం అందజేశారు. బేడ బుడగ జంగం కులమునకు ఆన్‌లైన్ నందు మా కులమును పొందపరచలేక పోవడం వలన విద్యా, సంక్షేమ, పించన్, పథకాలు అందక తీవ్ర ఇబ్బందులు పడుతు తీరని అన్యాయానికి గురి అవుతున్నామని తెలిపారు. ప్రభుత్వం వెంటనే స్పందించి న్యాయం చేయాలని వారు కోరారు. రాజీవ్ రంజన్ మిశ్రా ఎస్సీ వవర్గీకరణ కమిషన్ జిల్లాల వారిగా సర్వేకు నియమించిన కమీషన్ నందు కూడా మా బేడ బుడగజంగం కులమును పొందుపరిచే విధంగా చూస్తు మాకు న్యాయం చేయాలని కోరారు.దీనిపై మంత్రి స్పందిస్తూ మీ సమస్యకు న్యాయం చేసే విధంగా కూటమి ప్రభుత్వం ఉన్నదని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బేడ బుడగ జంగం రాష్ట్ర నాయకులు తాటికొండ బుగ్గరాముడు తదితరులు పాల్గొన్నారు.

## పదిమంది పేకాటరాయుళ్ళు అరెస్టు

**:-రూ.1.28 లక్షలు నగదు,5 బైక్‌లు,9 మొబైల్‌ఫోన్‌లు స్వాధీనం**

**:-పదిమందిపై కేసు నమోదు :-రిమాండ్‌కు తరలించిన పోలీసులు**



**మంత్రాలయం,నవంబర్ 26,ప్రభాతవార్త:** నియోజకవర్గకేంద్రమైన మంత్రాలయం పోలిస్ స్టేషన్ పరిధిలోని బూదూరు గ్రామ సమీపంలో పదిమంది పేకాటరాయుళ్ళను అరెస్టు చేసినట్లు మంత్రాలయం సిఐ పుల్లెం రామాంజులు మంగళవారం విలేకరులకు తెలిపారు..ఈ సందర్భంగా సిఐ తెలిపిన వివరాల మేరకు ఆదోని పట్టణానికి చెందిన ఎరుకల తిమ్మయ్య,పింజరి హుసేని ఎమ్మిగనూరు పట్టణానికి చెందిన ఆనందు తదితర సుమారు పదిమంది పేకాట ఆడుతున్నారన్న రాబడిన సమాచారం మేరకు తమ సిబ్బందితో దాడిచేసి పట్టుకున్నట్లు తెలిపారు.వీరివద్దనుండి రూ.1.28 లక్షల నగదు,5 బైక్‌లు,9 మొబైల్‌ఫోన్‌లు స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు.బైక్‌లను సీజ్‌చేశామన్నారు.పదిమందిపై కేసు నమోదుచేసి రిమాండ్‌కు తరలించినట్లు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ఎస్ఐ మాల్య పరమేష్‌నాయక్ పోలిస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# శ్రీశైలం మండలంలో ఎస్సి,ఎస్టిలకు భద్రత కల్పించాలి

**శ్రీశైలంప్రాజెక్టు,నవంబర్26, ప్రభాతవార్త**



శ్రీశైలం మండలంలో నివాసం ఉంటున్న ఎస్సి, ఎస్టిలకు పోలిస్‌శాఖ భద్రత,భరోసా కల్పించాలని ఏపి హోంశాఖ మంత్రి వంగలపూడి అనితకు ఎం.ఆర్.పి.ఎస్ నాయకులు వి.లక్ష్మయ్య, నాగారాజు, డి.అచ్చయ్య,డి.సురేస్,కొమరంబీం ఆదివాసి చెంచు గిరిజన సంక్షేమ సంఘం నాయకులు వి.లక్ష్మయ్య, వై.అశీర్వదం, సంయుక్తంగా వినతిపత్రంను అందజేసారు. సోమవారంనాడు హోంశాఖ మంత్రి శ్రీశైల మల్లన్న దర్శనార్థం వచ్చిన వారిని భ్రమరాంబా అతిథిగృహం వద్ద నాయకులు కలసి పూల భోకేను అందజేసి శాలువాలతో ఘనంగా సత్కరించారు. మండలంలో శాంతి భద్రతలు ఉండాలంటే పోలిస్ సిబ్బందిని తగినంత మేరకు పెంచాలని,మహిళ ఎసైని నియమించాలని,సుండిపెంటలో నూతనంగా పోలిస్‌స్టేషన్ నిర్మాణం జరపాలని,సిబ్బందికి నూతన గృహాలను నిర్మించాలని తెలిపారు.అదే విధంగా దళిత,గిరిజనులకు పోలిస్‌శాఖ ద్వారా భద్రత కలి ్పంచాలని వివరించారు.కాగా వివరించిన సమస్యలపై ఏపి హోంశాఖ మంత్రి సానుకూలంగా స్పదించి పోలిస్‌శాఖ అదికారులతో చర్చించడం జరుగుతుందని తెలిపారు.

## పగిడ్యాలలో ఘనంగా భారతరాజ్యాంగ దినోత్సవం

**పగిడ్యాల, నవంబరు 26,ప్రభాతవార్త**

పగిడ్యాల మండల అభివృద్ధిసమావేశభవనంలో మంగళవారం ఘనంగా 75వ భారత రాజ్యాంగ ఆమోద దినోత్స వం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈఓఆర్‌డి బిఎల్ నాగేంద్రయ్య, సర్పంచ్ పెరుమాల శేషన్న భారతరాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలువేసి నివాళ్ళుఅర్పించారు. ఈ సందర్భంగా ఈఓఆర్‌డి, సర్పంచ్ మాట్లాడుతూ కుల మత ప్రాంత బేధాలు అసమానతలు లేకుండా అందరికీ సమానంగా హక్కులు రాజ్యాంగంలో పొందపరచడం జరిగిందన్నారు.1949 నవంబరు 26వతేదీన భారతరాజ్యాంగాన్ని డ్రాఫ్టింగ్ కమిటీ ఛైర్మెన్ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ డ్రాఫ్టింగ్ కమిటీ సభ్యులు సంతకాలతో కూడిన రాజ్యంగాన్ని డాక్టర్ రాజేంద్రప్రసాద్‌కు ప్రపంచంలోనే అతిపెద్ద లిఖిత రాజ్యాంగాన్ని సమర్పించడం జరిగిందన్నారు. భారత రాజ్యాంగం అమోదంపొంది 75సంవత్సరాలు పూర్తైన సందర్భగా వారు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఉపేంద్రారెడ్డి, ఎంపిడిఓ కార్యాల సిబ్బంది, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఉపాధ్యక్షులుగా గర్జి అనిల్

**మంత్రాలయం,నవంబర్ 26,ప్రభాతవార్త:** మండల పరిధిలోని సూగూరు గ్రామానికి చెందిన గ్రామసేవకుడు గర్జి అనిల్‌ను గ్రామ సేవకుల సంఘం జిల్లా ఉపాధ్యక్షులుగా మంగళవారం ఎన్నుకున్నారు.ఆదోనిలో జరిగిన గ్రామసేవకుల సంఘం ప్రత్యేక సమావేశంలో ప్రత్యేకంగా చర్చించి జిల్లా ఉపాధ్యక్షులుగా ఎన్నుకున్నట్లు అనిల్ తెలియజేశారు.జిల్లాలో ఉన్న గ్రామసేవకుల సమస్యలపై పోరాటాలు చేసి గ్రామసేవకులకు అందుబాటులో ఉంటానని అనిల్ పేర్కొన్నారు.

## మహోన్నతం.... భారతరాజ్యాంగం



**కర్నూలు మున్సిపల్, నవంబర్ 26, ప్రభాతవార్తః** భారత రాజ్యాంగం ప్రపచంలోనే అత్యుత్తమమైనదని, ప్రజాస్వామ్య పరిరక్షణకు మూలస్థంభమని నగరపాలక సంస్థ కమిషనర్ ఎస్ రవీంద్రబాబు అన్నారు. మంగళవారం భారత రాజ్యాంగం దినోత ్సవాన్ని పురష్కరించుకొని నగరపాలక కార్యాలయంలో భారత రాజ్యాంగ నిర్మాత డా.బిఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈసందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ రాజ్యాంగం ద్వారా మనకు ఎనో ్న హక్కులు సంక్రమించాయన్నారు. అంబేద్కర్ రాజ్యంగాన్ని తయారుచేయడంలో చేసిన కృషి అభినందనీయమన్నారు. అనంతరం అధికారులు, సిబ్బందితో రాజ్యాంగ పీఠికపై కమిషనర్ ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ ఆర్‌జివి కృష్ణ, మేనేజర్ ఎన్ చిన్నరాముడు, ఆరోగ్యధికారి విశ్వేశ్వర్‌రెడ్డి, సిటి ప్లానర్ ప్రదీప్‌కుమార్, ఆర్ఓ జునైద్, ఎంఈలు సత్యానారాయణ, శేషసాయి, టిపిఆర్ఓ వెంకటలక్ష్మి, అకౌంట్స్ అఫీసర్ చుండి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## భూసారాన్ని పెంచుకొని భూ తల్లిని రక్షించుకోవాలి

**-కృత్రిమ మేధాతో రైతులకు లబ్ధి - జిల్లా వ్యవసాయ అధికారి మురళీ కృష్ణ, ఏవో పవన్ కుమార్**

**వెలుగోడు, నవంబర్ 26, ప్రభాతవార్తః**

వెలుగోడు మండలం అబ్దులాపురం గ్రామంలో ఏవో పవన్ కుమార్ ఆధ్వర ్యంలో నిర్వహించిన పొలం పిలుస్తోంది కార్యక్రమంలో డిఏవో వైవి మురళి కృష్ణ పాల్గొన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ మానవాళికి అవసరమైన ఆకలి పరిష్కార మార్గమైన ఆహారాన్ని ఉత్పిత్తి చేస్తున్న అన్నదాతలకు సాంకేతిక విప్లవం ద్వారా మరింత నాణ్యమైన దిగుబడి సాధించేందుకు అధికారులు అందరు కృషిచేయాలని జిల్లా వ్యవసాయ అధికారి వైవి మురళీ కృష్ణ తెలిపారు. రసాయనిక రహిత సేంద్రియ వ్యవసాయంతో నాణ్యమైన దిగుబడి పొందడమే కాకుండా నేలలో కర్బన శాతం, సూక్ష్మపోషకాలు అధికంగా పెరుగుతాయని సేంద్రియ ప్రకృతి వ్యవసాయ వరి వేయడం నేలకు నత్రజని అందించడం ప్రొటీన్స్ ఎక్కువగా ఉన్నందున పశువుల దానకు ఉపయోగపడుతుందని తెలిపారు. వరి సాగుచేసే నీళ్ళలో జిలుగ, పిల్లిపెసర, ఉలువలు వంటి పచ్చిరొట్టె పంటలు వేసుకోవాలని తెలిపారు. ఏవో పవన్‌కుమార్ మాట్లాడుతూ అబ్దులాపురం గ్రామంలో 55 మందికి మట్టి నమూనాలు సేకరించి వాటి వివరాలు రైతులకు తెలియజేశామని భూసార పరీక్ష అధారిత ఎరువులు వాడకాన్ని చేపడుతున్నామని తెలిపారు. అనంతరం మిరప, మొక్కజొన్న పంటను పరిశీలించి రైతులకు సూచనలు సలహాలు డిఏఓ మురళీ కృష్ణ తెలిపారు. కార్యక్రమంలో వెటర్నరీ డాక్టర్ జ్యోష్ణ, సెఇకల్చర్ టెక్నికల్ అధికారి రాజశేఖర్, ఏఈఓలు అంజిత్‌కుమార్‌రెడ్డి, సుధారాణి, వ్యవసాయ విస్తరణ సిబ్బంది రామలక్ష్మి, రామకృష్ణ, నాగమణి, అర్ఫత్ అక్సర్, గ్రామ సర్పంచ్ అంబాల రామకృష్ణారెడ్డి, పలువురు రైతులు పాల్గొన్నారు.

## బర్న్ విభాగానికి మెరుగైన వైద్యసేవలు అందుతాయి



**కర్నూలు హాస్పిటల్, నవంబర్ 26, ప్రభాతవార్తః** కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో ట్రామా మరియు (కాలిన) బర్న్ విభాగానికి మెరుగైన వైద్యసేవలు అందుతాయని అసుపత్రి సూపరింటెండెంట్ డా.వెంకటేశ్వర్లు అన్నారు. అసుపత్రిలో అధునాతన ఏమర్జెన్సీ బర్న్ మేనేజ్ మెంట్ శిక్షణ పొందిన ఆసుపత్రి సిబ్బంది ఎంఎన్ఓ రాజశేఖర్, ఎఫ్ఎన్ఓ జయమ్మలను డిపార్ట్‌మెంట్ అఫ్ ప్లాస్టిక్ సర్జరీ బ్లాక్ ఆల్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ అఫ్ మెడికల్ సైన్సెస్ న్యూఢిల్లీ ద్వారా శిక్షణ పొందిన సిబ్బందిని అభినందించారు. ఈకార్యక్రమానికి డిప్యూటి సిఎస్ఆర్ఎంఓ డా.హేమనలిని, ప్లాస్టిక్ సర్జరీ హెచ్ఓడి డా.మంజుల బాయి, ఎంఎన్ఓ రాజశేఖర్, ఎఫ్ఎన్ఓ జయమ్మ తదితరులు పాల్గొన్నారు.

## అన్ని మతాల ధార్మిక గ్రంథం భారత రాజ్యాంగం..

**-ఘనంగా భారత రాజ్యాంగ 75వ ఆవిర్భవ దినోత్స వం..**

**కోసిగి, నవంబరు 26, ప్రభాతవార్త**

రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్.అంబేద్కర్ రచించిన రాజ్యాంగం అన్ని మతాల ధార్మిక గ్రంథమని కోసిగి మండల తహశీల్దార్ నిత్యానంద రాజుఅన్నారు..75వ భారత రాజ్యాంగ ఆవిర్భవ దినోత్సవాన్ని మంగళవారం కోసిగిలో పలు చోట్ల ఘనంగా నిర ్వహించారు..ముందుగా కోసిగిబాలుర ఉన్నత పాఠశాలలో హెచ్ఎం. ఖలీల్ అహ్మద్ అధ్యక్షతన జరిగిన ఈ రాజ్యాంగ దినోత్సవ వేడుకలకు తహశీల్దార్ నిత్యానందరాజు,ఎంఈవో మైయినుద్దిన్ ముఖ్య అతిథిలుగా హాజరయ్యారు.. ఈ సందర్భంగా భారత రాజ్యాంగ రచన నిర్మాత బాబాసాహెబ్ బిఆర్.అంబేద్కర్‌చిత్రపటానికి పూలమాలలు వేసి, విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులకు ప్రతిజ్ఞ చేయించారు.. అనంతరం ఎంఈవో మైయినుద్దీన్ ఆధ్వర్యంలోజరిగిన కార్యక్రమంలో తహశీల్దార్ నిత్యానందరాజు మాట్లాడుతూ కోట్లాది మంది భారతీయులను ఏకతాటిపై నడిపించే పవిత్ర గ్రంథం భారతరాజ్యాంగమని, మనందరికీ రాజ్యాంగం ఆదర్శం కావాలన్నారు.. ముఖ్యంగా అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగం ఎంతో ఉన్నతమైనదన్నారు.అన్ని మతాల వారు ఆచరించే ధార్మిక గ్రంథాల కంటే కూడా ఈ రాజ్యాంగం ఎంతో గొప్పదని పేర్కొన్నారు.. దేశంలో అన్ని మతాల వారు శాంతియుత జీవితం గడిపే విధంగా అందరికి సమాన హక్కుల్ని ఈ రాజ్యాంగం ద్వారా అంబేద్కర్ కల్పించారని తెలిపారు..భారత రాజ్యాంగంఅమలులో ఉన్నంత కాలం ప్రజలందరు సుఖ సంతోషాలతో ఉంటారన్నారు..ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు..

**ఎంఆర్‌పియస్ ఆధ్వర్యంలో:** భారత రాజ్యాంగం ఏర్పాటు చేసి 75 ఏళ్లు గడిచిన సందర్భంగా ఈ రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ బిఆర్.అంబేద్కర్‌కు కోసిగి ఎంఆర్‌పియస్‌ఆధ్వర్యంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి రాజ్యాంగంలోని విషయాలను చర్చించుకున్నారు..ఈ కార్యక్రమంలో ఎంఆర్‌పియస్‌నాయకులు దుర్గప్ప, సామేల్, అధికార ప్రతినిధి మొండి నరసింహులు, చిదానంద, అంజి, ఈరన్న, తదితరులు పాల్గొన్నారు..

## సమయపాలన పాటించాలి-ఎంపిడిఓ



**జూపాడుబంగ్లా,నవంబర్ 26,ప్రభాతవార్త :** గ్రామ సచివాలయ సిబ్బంది తప్పనిసరిగా సమయపాలన పాటించాలని ఎంపిడిఓ గోపిక ృష్ణ ఆదేశించారు. మండలం లోని 80 బన్నూరు గ్రామ సచివాలయాన్ని మంగళవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన గ్రామ సచివాలయానికి సంబందించిన పలు రికార్డులను పరిశీలించారు. అదే విధంగా సిబ్బంది హాజరు పట్టిని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సచివాలయ సమయ పాలన పాటించని సిబ్బందిపై తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రతి ఒక్క సచివాలయ సిబ్బంది పనివేళ్ళలో సచివాలయంలో అందుబాటులో ఉండాలని, బయోమెట్రిక్ అటెండెన్స్ ఖచ్చితంగా వేయాలన్నారు. సచివాలయానికి సంబందించిన రికార్డుల నిర్వాహణ, ప్రజా సంబందిత ,హౌస్ హోల్డ్స్ సర్వేలకి సంబందించి సిబ్బందికి సలహాలు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి సువర్ణమ్మ, కార్యదర్శి మంజుల తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి అశయానికి అనుగుణంగా పని చేయండి

**నంద్యాల, నవంబరు 26,ప్రభాతవార్తప్రతినిది**

పదవి వచ్చిందని కాకుండా ఏ ఉద్దేశ్యంతో ముఖ్యమంత్రి పదవి మీకు ఇచ్చారో అయన అశయాలకు అనుగుణంగా పని చేయాలని రాష్ట్ర రోడ్డు భవనాలు, పెట్టుబడులు, మౌళిక వసతుల శాఖ మంత్రి బిసి జనార్దనరెడ్డి ఎపి రోడ్డు డెవలప్ మెంటు కార్పరేషన్ చైర్మన్ నాగేశ్వరరావను కోరారు. నిమినెటెడ పదవుల పంపినీలో బాగంగా ఎపి రోడ్డు డెవలప్‌మెంటు కార్పసరేషన పదవి ప్రగడి నాగేశ్వరరావును వరించింది అందులో బాంగా మంగళవారము అయన పదవిఈ బాద్యతలు స్వీకరించారు. ఈసందర్భ ముగా రాష్ట్ర రోడ్డుధభవనాలు, పెట్టుబడులు, మౌళిక వసతుల శాఖ మంత్రికి సమక్ష ంలోచైర్మన్ ప్రమాణ స్వీకారము చేశారు. ఈసందర్భముగా మంత్రి బిసికి ప్రత్యేకంగా అహ్వానము పలుకగా అయన కార్యక్రమానికి హాజరుఅయ్యారు. అక్కడి అయన చైర్మన్ నేతృత్వంలో బారీ స్వాగతము పలికారు. అనంతరము అయన మంత్రి సమక్షంలో ప్రమాణ స్వీకారము చేశారు. అనంతరము చైర్మన్ మంత్రినిఘనంగా సన్మానించారు.అనంతరము మంత్రి మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఎంతో సదుద్దేశ్యంతో మీకుఈపదవి కట్టబెట్టారు అయన అశయాలకు అనుగుణంగా పసని చేయాలని కోరారు.

## రీసర్వేలో వచ్చిన పొరపాట్లను పరిష్కరిస్తాం

**ఆదోని,నవంబరు 26,ప్రభాతవార్త**

రీసర్వేలో వచ్చిన పొరపాట్లను పరిష్కరిస్తామని తహశీల్దార్ శివరాముడు అన్నారు. మంగళవారం మండల పరిధిలోని బైచిగేరి గ్రామంలో రీసర్వేలో వచ్చిన సమస్యలను గ్రామ సభ ద్వారా దరఖాస్తులను స్వీకరించి క్షేత్రస్థాయిలో అధికారులతో కలిసి వారి యొక్క సమస్యలను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రీసర్వేలో వచ్చిన చెక్ బందీలు,జాయింట్ ఎల్పియం,విస్తీర్ణంలో పొరపాట్లను క్షేత్రస్థాయిలో వాటిని పరిశీలించి వాటి యొక్క భూ సమస్యలను పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ సర్వేయర్ వేణు సూర్య,మండల సర్వేయర్ ఈశ్వర్,రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 9వ వార్డులో టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమం

**దేవనకొండ,నవంబరు 26,ప్రభాతవార్త**

ఆలూరు టిడిపి ఇంచార్ ్జ వీరభద్రగౌడ్ ఆదేశాల మేరకు మంగళవారం మండల కేంద్రంలోని 9వ వార్డులో టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించినట్లు తెలుగు యువత నాయకులు కుక్కల వెంకటేష్,చారు సతీష్‌కుమార్‌లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సభ్యత్వం కలిగిన కార్యకర్తకు భీమా సౌకర్యం కల్పించిన ఘనత టిడిపి పార్టీకే దక్కుతుందన్నారు. సభ్యత్వ నమోదును రికార్డు స్థాయిలో చేపట్టేందుకు తెలుగుదేశం పార్టీ విస్తృత ఏర్పాట్లు చేస్తోందన్నారు. కేవలం రూ.100ల సభ్యత్వంతో టిడిపి కార్యకర్తలకు రూ.5లక్షల వరకు ప్రమాద భీమా వారి కుటుంబ సభ్యులకు అందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## గణపురంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం

**పగిడ్యాల, నవంబరు 26,ప్రభాతవార్త :** పగిడ్యాల మండలం ప్రాతకోట, ఎం.గణపురం గ్రామాల్లో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం వ్యవసాయశాఖ అధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భగా మండల వ్యవసాయ అధికారి జ్యోతికుమార్ మాట్లాడుతూ రైతులు సమగ్ర సస్యరక్షణ పద్ధతులు పాటిస్తూ కందిపంటలో అధిక దిగుబడులు తీసుకురావచ్చన్నారు. అలాగే ట్రీకోడెర్మవిరిడి కేజీ విత్తనాన్ని 10గ్రాములతో కలిసి విత్తనశుద్ధిచేసుకోవాలన్నారు. విత్తనశుద్ధిచేసుకోవడంవల్ల విత్తనం నుండి వచ్చేతెగుళ్లు బారి నుండి రక్షించుకోవచ్చనీ, కందిలో అధికంగా వచ్చేమరకమచ్చల పురుగు నివారణకు ముందుగా వేప గింజలు కషాయం పిచికారి చేసుకోవాలన్నారు. పురుగు ఉధృతి అధికంగా ఉన్నప్పుడు క్రిమిసంహారకమందులు వాడాలనీ మండల వ్యవసాయఅధికారి జ్యోతికుమార్ అన్నారు.

**రబివంటలబీమా :** రబీసీజన్ నందు సాగుచేసిన పంటలకు సిఎస్‌సి సెంటర్‌ల నందు పంటభీమా చేయించుకోవాలన్నారు. రబీసీజన్ కు గాను బ్యాంకులో పంట రుణాలు తీసుకొని రైతులు ఇందుకు అర్హులన్నారు. వరి ఎకరాకు రూ. 126లు, మినుము రూ. 48లు శనగ రూ. 94లు చివరి తేదీ డిశబరు 15లోపు భీమా చేయించుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయఅధికారి జ్యోతికుమార్, ఎఈఒ సాయి కుమార్, విఎఎ నబిరసూల్, రైతులు పాల్గొన్నారు.

## ఘనంగా 75 వ భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

**నందికొట్కూరు,నవంబర్ 26,ప్రభాతవార్త:** మండల పరిధిలోని కొణిదేల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 75 భారత రాజ్యాంగ దినోత్స వ వేడుకలు ఘనంగా జరిగాయి. మంగళవారం జరిగిన ఈఈ కార్యక్రమంలో భారత రాజ్యాంగ రూపశిల్పి రాజ్యాంగ ముసాయిదా కమిటీ చైర్మన్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళీలు అర్పించారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీరామచంద్రమూర్తి మాట్లాడుతు రాజ్యాంగం ప్రపంచంలో అతి పెద్ద లిఖిత పూర్వక రాజ్యాంగం అని ప్రజలు స్వేచ్ఛ,సమానత్వం,సౌభ్రాతుత్వం తో కలిసి మెలిసి వివిధ కులు మతాలు జాతులు ఉన్నాయి అంటే అది కేవలం భారత రాజ్యాంగం వల్లనే అని ప్రజలు కేవలం హాక్కుల కొరకు పోరాడుతారు కానీ భాధ్యతలు విస్మరిస్తున్నారని ఆయన తెలిపారు. ప్రతి పౌరుడు భాధ్యతలు కూడా పాటిస్తే రాజ్యాంగం కల సాకారం అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మంజుల, సిల్వియారేచల్, దేవ ప్రకాష్, రఫిఅహ్మద్, నారాయణరెడ్డి, ఎల్లన్న, ఆనందరావు, బీషన్న ఫిజికల్ డైరెక్టర్ స్వామిదాస్ రవికుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

**దేవనకొండ,నవంబరు 26,ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో మంగళవారం రాజ్యాంగ దినోత్స వం(న్యాయ సేవా దినోత్స వం) వేడుకలు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వై మద్దిలేటి,సాంఘీక శాస్త్ర ఉపాధ్యాయులు చంద్రుడు,రంగవేణి,రవనమ్మ,ఉపాధ్యాయునీ,ఉపాధ్యాయుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. రాజ్యాంగ నిర్మాత,ప్రపంచ మేధావి,భారతరత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్,జాతీయ నాయకులు,స్వాతంత్ర్య సమరయోధులు బాబూ రాజేంద్రప్రసాద్, నెహ్రూ,సర్దార్ వల్లభాయ్ పటేల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. విద్యార్థులు రాజ్యాంగం యొక్క ప్లకార్డులు పట్టి అల్లూరి సీతారామరాజు,నెహ్రూ, తెనాలి రామకృష్ణుడు,డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వేషధారణలు ధరించి నృత్యాలు చేశారు. అలాగే రాజ్యాంగం గురించి ఉపాధ్యాయులు చక్కగా వివరించారు. ఈ కార్యక్రమంలో లక్ష్మన్న,రవీంద్రరెడ్డి,మహబూబ్ భాష,గంగావతి,వరలక్ష్మి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఘనంగా రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

**కోవెలకుంట్ల, నవంబరు 26,ప్రభాతవార్త**



కోవెలకుంట్ల మేజరు గ్రామ పంచాయితీ ఈకార్యాలయంలో సర్పంచు మెట్ట సరళ నేతృత్వంలో బారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఇందులో యంపిడిఓ వరప్రసాదరావు, ఈఓపిర్డి,ఈఓ ప్రకాశ్‌నాయుడు, ఉపసర్పంచు సూర్యనారాయణ రెడ్డి పంచాయితీ సిబ్బంది విజయ్‌రెడ్డి సచివాలయ సిబ్బంది డిజిటల్ అసిసె ంటు సురేస్ తదితరులు పాల్గొని అంబేద్కరు చిత్ర పటాఒనికి పూలమాల వేసి నివాళ్లు అర్పించారు. అనంతరమొ ప్రతిజ్ఞ చేశారు.అలాగే స్థానాఇక ప్రభుత్వం ఉన్నత పాఠశాలలో ప్రదానోపాద్యాయులు రాజయ్య నేతృత్వంలో రాజ్యాంగ దినప్సోవము వేడుకలు నిర్వమించారు ఈసందర్బబుగా అంబేద్కర్ చిత్రపటానపాకి పూలమాల వేసి నివాల్లు అర్పించారు.

## కార్యకర్తల సంక్షేమం కోసమే తెదేపా సభ్యత్వం

**: డాక్టర్ దేశెట్టి శ్రీనివాసులు**

**నందికొట్కూరుటౌన్, నవంబర్ 26, ప్రభాతవార్త :**



తెలుగుదేశం పార్టీ కార్యకర్తల సంక్షేమం కోసమే తెదేపా సభ్యత్వాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రవేశ పెట్టారని 6వ వార్డు ఇన్‌చార్జ్ డాక్టర్ దేశెట్టి శ్రీనివాసులు అన్నారు. మంగళవారం పట్టణంలోని సుబ్బరావుపేటలో వార్డు కౌన్సిలర్ దేశెట్టి సుమలత, తెదేపా కార్యకర్తలతో కలిసి తెదేపా సభ్యత్వ నమోదు చేపట్టారు. పార్టీ కోసం పనిచేసిన కార్యకర్తల కుటుంబాల కోసం పార్టీ అధిష్టానం ఈ సభ్యత్వ నమోదు చేయిస్తుందన్నారు. సభ్యత్వం తీసుకున్న ప్రతి కార్యకర్తకు ఇన్సూరెన్స్ సౌకర్యం ఉంటుందన్నారు. ఈ అవకాశాన్ని తెదేపా కార్యకర్తలు, అభిమానులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## శిక్షలు చట్టాలపై విద్యార్థులకు అవగాహన సదస్సు



**నందికొట్కూరు,నవంబర్ 26,ప్రభాతవార్త:** స్తానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు చట్టాలు, శిక్షలుపై పట్టణ సి.ఐ. ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, న్యాయవాది జె.వెంకటరాముడు అవగాహన సదస్సు నిర్వహించారు. మంగళవారం కళాశాల ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ పి.రవి అధ్యక్షతన కంప్యూటర్ సైన్స్, కంప్యూటర్ అప్లికేషన్స్ విభాగం ఆధ్వర్యంలో సోషల్ మీడియా,సైబర్ బెదిరింపులపై విద్యార్థులకు అవగాహన సదస్సు జరిగింది. ఎమ్మెస్సీ సైకాలజీ చదివిన కామర్స్ లెక్చరర్ డా.బి.పరిమళాదేవి సైబర్ బుల్లింగ్ వల్ల విద్యార్థులపై మానసిక ప్రభావం ఎలా ఉంటుందో వివరిస్తూ విద్యార్థులు మానసికంగా దృడంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

**మంత్రాలయం,నవంబర్ 26,ప్రభాతవార్త:** నియోజకవర్గకేంద్రమైన మంత్రాలయంలో భారతరాజ్యాంగ 75వ దినోత ్సవ వేడుకలు మండగళవారం ఘనంగా జరిగాయి.స్థానిక తహశిల్దార్ కార్యాలయంలో డిటి గురురాజారావు ఆధ్వర్యంలో ఈ వేడుకలు నిర్వహించారు.ముందుగా డా.బిఆర్,అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.భారతదేశానికి ఆయన చేసిన సేవలను కొనియాడారు.అంబేద్కర్ రచించిన రాజ్యాంగం వల్లనే ప్రపంచంలో భారతదేశానికి ఉత్తమమైన రాజ్యాంగం అమలులో ఉన్నట్లు తెలిసిందన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్ఐ ఆదాము,మండల సర్వేయర్ అశోక్,విఆర్ఓలు భీమన్నగౌడు,భీమయ్య,జూనియర్ అసిస్టెంట్ నూర్‌అహ్మద్,వీరేష్,ఎర్రప్ప తదితరులు పాల్గొన్నారు.

## ఐరనబండలో పొలంబడి పిలుస్తుంది..!

**దేవనకొండ,నవంబరు 26,ప్రభాతవార్త**

మండల పరిధిలోని ఐరనబండ గ్రామంలో మంగళవారం పొలంబడి పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించినట్లు మండల వ్యవసాయాధికారి సిహెచ్ సురేష్‌బాబు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేరుశనగ పంట నందు సస్యరక్షణ చర్యల గురించి వివరించామన్నారు. అలాగే తక్కువ పెట్టుబడితో ఎక్కువ దిగుబడి సాధించే సూచనలు అందించామన్నారు. ముందుగా పురుగు యొక్క గుడ్డు దశలోనే వేప నూనెను పిచికారి చేయడం వలన పురుగు యొక్క ఉధృతిని తగ్గించవచ్చునని తర్వాత లింగాకర్షణ బుట్టలు అమర్చడం ద్వారా పురుగు యొక్క ఉనికిని గమనించి తగు సస్యరక్షణ చర్యలు చేపట్టడం ద్వారా పెట్టుబడిని తగ్గించుకోవచ్చని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ మల్లికార్జున,విఏఏ నరసప్ప,రైతులు పాల్గొన్నారు.

## విశ్రాంత ప్రధానోపాధ్యాయులు మృతి



**నందికొట్కూరు,నవంబర్ 26,ప్రభాతవార్త:** పట్టణంలోని సి.ఎస్.ఐ.ప్రాథమిక పాఠశాలలో 35 సంవత్సరాలుగా ప్రధానోపాధ్యాయులుగా పని చేసి ఇటీవలే రిటైర్డ్ అయిన వి.ప్రసాద్‌రావు సోమవారం రాత్రి అకస్మికంగా మృతి చెందారు. ఈ విషయం తెలిసిన వెంటనే నందికొట్కూరు నియోజకవర్గం వై.కా.పా.సమన్వయకర్త డాక్టర్.దారా సుధీర్ పార్థివ దేహాన్ని సందర్శించి ఘనంగా నివాళీలు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాడ సానుభూతి తెలిపి ఆయన పాఠశాలలో ఏసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో జూపాడుబంగ్లా జడ్పీటిసి జగధీశ్వర్‌రెడ్డి, వైకాపా నాయకులు కృష్ణారెడ్డి, పూర్వపు విద్యార్థులు నంది కళాశాల ప్రిన్సిపాల్ శ్రీకాంత్, సాత్రి రవి, జయప్రకాష్, రాజశేఖర్ గౌడ్, మాలిక్ తదితరులు పాల్గొన్నారు.

## భారతదేశ దిక్సూచి బిఆర్.అంబేద్కర్

**మంత్రాలయం,నవంబర్ 26,ప్రభాతవార్త:** భారతదేశానికి దికూ ్సచిగా డా.బిఆర్.అంబేద్కర్ మారాడని జైభీమ్ ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు చిక్కం జానయ్య అన్నారు.మంగళవారం నియోజకవర్గకేంద్రమైన మంత్రాలయంలో భారత రాజ్యాంగ 75వ దినోత ్సవంలో భాగంగా ప్రత్యేక కా ర్యక్రమం నిర్వహించారు.ముందుగా బిఆర్.అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం శ్రీ రాఘవేంద్ర సర్కిల్ మీదుగా రాఘసుధా వరకు బైక్‌ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా జానయ్య మాట్లాడుతూ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం వల్లనే అందరికీ సంక్షేమ ఫలాలు అందుతున్నాయన్నారు.భారతదేశం ఎల్లప్పుడూ అ ంబేద్కర్‌కు ఋణపడి ఉండాలన్నారు.అనంతరం జానయ్యపై ఆనందు రచించిన నూతన గీతం సిడిలను విడుదల చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ముత్తుసుమాల,ప్రశాంత్‌కుమార్,సత్యన్న,రత్నం,సంగటి యోహాను,అనిల్‌కుమార్,మారెప్ప తదితరులు పాల్గొన్నారు.

## స్టార్ సోసైటీ ఆధ్వర్యంలో రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

**నంద్యాల హాస్పటల్,నంవబర్ 26,ప్రభాతవార్త:** పట్టణంలోని నందమూరి నగర్ స్టార్ సోసైటీ ఆధ్వర్యంలో 75 వ భారత రాజ్యాంగ దినోత్స వం డా.బి.ఆర్.అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళీలు అర్పించారు. మంగళవారం జరిగిన ఈ వేడుకలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల ఫార్మర్ సభ్యురాలు వై.రాజేశ్వరమ్మ మాట్లాడుతు భారత రాజ్యాంగ కర్త 395 ఆర్టికల్స్, ఎనిమిది షెడ్యూల్స్, 22 భాగాలతో ఏర్పాటు అయిన భారత రాజ్యాంగం ప్రపంచంలో అతిపెద్ద లిఖిత రాజ్యాంగం, ప్రస్తుత భారత రాజ్యాంగంలో 448 ఆర్టికల్స్,12 షెడ్యూల్స్, 25 భాగాలు ఉన్నాయని ఇంత గొప్ప రాజ్యాంగాన్ని అంధించిన డా.బి.ఆర్.అంబేద్కర్ ని స్మరించుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సోసైటీ కార్యదర్శి జి.సుబ్బారాయుడు, పి.లక్ష్మిదేవి,ఎన్.నాగలక్ష్మి,నిప్ రాజు, సంపత్‌కుమార్, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## లక్ష్మికాంత్‌రెడ్డిని పరామర్శించిన మాజీ జడ్‌పిటిసి

**మంత్రాలయం,నవంబర్ 26,ప్రభాతవార్త:** మండల పరిధిలోని బూదూరు గ్రామానికి చెందిన మాజీ మార్కెట్‌యార్డ్ ఛైర్మెన్ లక్ష్మికాంత్‌రెడ్డిని మాధవరం గ్రామానికి చెందిన మాజీ జడ్‌పిటిసి సభ్యులు,వైసిపి పార్టీ నాయకులు మిస ్సల్ రాజశేఖర్‌రెడ్డి మంగళవారం పరామర్శించారు.లక్ష్మికాంత్‌రెడ్డి గతకొద్ది రోజులుగా తీవ్ర అనారోగ్యంతో బాధపడుతూ ఇంటిలో విశ్రాంతి తీసుకుంటున్నారు.సమాచారం తెలుసుకున్న రాజశేఖర్‌రెడ్డి లక్ష్మికాంత్‌రెడ్డిఇంటికి వెళ్ళి ప్రత్యేకంగా పరామర్శించారు.ఆరోగ్య వివరాలను అడిగి తెలుసుకున్నారు.భగవంతుడు మీకు మంచిఆయురారోగ్యాలు ప్రసాదించాలని కోరారు.వీరివెంట నాయకులు జంగం వీరయ్యస్వామి తదితరులు ఉన్నారు.

## నోటరీ పేరుతో సచివాలయ సిబ్బంది భారీగా చేతివాటం..!

**మద్దికెర,నవంబరు 26,ప్రభాతవార్త**

మండల కేంద్రమైన మద్దికెరలో వివిధ సచివాలయాలలో విధులు నిర్వహిస్తున్న డిజిటల్ అసిస్టెంట్లు భారీగా ప్రజల నుండి సొమ్మును వసూలు చేస్తున్నారని మండల ప్రజలు వాపోయారు. డేట్ అఫ్ బర్త్ కరెక్షన్,ఫ్యామిలీ మెంబర్స్ సర్టిఫికేట్,పాస్‌బుక్‌లో పేరుతో అఫిడవిటీ నోటరీ తదితర పత్రాలన్నీ మేము తయారు చేసి ఇస్తామని ప్రజల నుండి భారీగా వసూలు చేస్తున్నారు. ఇదంతా మండల అధికారికి తెలిసి కూడా నిమ్మకు నీరెత్తనట్లు ఉండడంతో వారికి కూడా ఇందులో వాటా ఉంటుందేమోనని ప్రజలు గుసగుసలాడుతున్నారు. ప్రస్తుత ప్రభుత్వానికి చెడ్డపేరు తేవడానికి ఈ సచివాలయ సిబ్బంది అంతా కంకణం కట్టుకున్నట్లు ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇక్కడ జరుగుతున్న అక్రమ వసూళ్లపై నియోజకవర్గ ఎమ్మెల్యే కెఈ శ్యాంబాబుకు,జిల్లా కలెక్టర్‌కు త్వరలో ఆధారాలతో సహాయ తెలియజేస్తామని గ్రామప్రజలు చర్చించుకుంటున్నారు.

## ఘనంగా భారత రాజ్యాంగ ఆమోద దినోత్సవ వేడుకలు

**కోడుమూరు,నవంబర్ 26, ప్రభాతవార్త ః** స్థానిక యూత్ రిక్రియేషన్ సెంటర్‌లో మంగళవారం 75వ భారత రాజ్యాంగ ఆమోద దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ముందుగా రాజ్యాంగ స్పూర్తి దాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళి అరి ్పంచారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో పలువురు వక్తలు భారత రాజ్యాంగ ఆవశ్యకృత వాటి గొప్పతనాన్ని గుర్తుకు చేసుకున్నారు. ప్రపంచ దేశాలల్లోని అన్ని రాజ్యాంగాలను పరిశీలించి,పరిశోధించి భారత దేశ పరిస్థితులకు అనుగుణంగా లిఖించబడిన భారత ద్రుడ రాజ్యాంగాన్ని బిఆర్ అంబేద్కర్ రచించారన్నారు. 395 ఆర్ ్టికల్‌తో 12 షెడ్యూల్‌తో 22 భాగాలుగా భగవద్గీత, బైబిల్,ఖురాన్ కంటే ఉన్నతమైనదిగా భారత రాజా ్యంగాన్ని భారత ప్రభుత్వం గుర్తించిందన్నారు. ఈ కార్యక్రమంలో కెడిసిసి అధ్యక్షులు డాక్టర్ షాకీర్,సభ్యులు జయ్యన్న,రాముడు,క్రిష్ణయ్య,జయరాం,హుస్సేనప్ప,లాయర్ ప్రభాకర్,ఖాజా హుస్సేన్, హను మంతప్ప, సోమమోహన్,క్రిష్ణమూర్తి,మల్లికార్జున,స్నేహ వృద్ధాశ్రమ నిర్వాహుకురాలు సుభాషిణి తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల సమస్యలపై నిరంతర పోరాటం

**-పిఆర్టీయు జిల్లా వర్కింగ్ ప్రసిడెంట్ సయ్యద్ చాంద్‌బాష**

**పాములపాడు, నవంబర్ 26, ప్రభాతవార్తః**

ఉపాధ్యాయుల సమస్యలపై నిరంతరం పోరాటాలు కొనసాగిస్తామని పిఆర్టీయు జిల్లా వర్కింగ్ ప్రసిడెంట్ సయ్యద్ చాంద్‌బాష అన్నారు. మంగళవారం పాములపాడు పిఆర్టీయు మండల కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. పిఆర్టీయు మండల అధ్యక్షునిగా మదన్‌మోహన్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి హరినాధ్ బాబు మండల అసోసియేట్ అధ్యక్షునిగా రమణయ్య, ఉపాధ్యక్షులుగా సాయిరాం, మహిళా అధ్యక్షురాలిగా జరినా బేగం, కార్యదర్శులుగా వెంకట కృష్ణకుమార్, కాశీశ్వరుడు, మహిళా కార్యదర్శి సాహేద బేగం, జిల్లా కౌన్సిల్‌గా వెంకటసుబ్బయ్య, నాగమయ్య, నాగ శ్రీనివాసులు అందరి సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. నూతన కార్యవర్గం ఎన్నికల పరిశీలకుడిగా ఉశేన్‌సాహేబ్, ఎన్నికల అధికారిగా రాష్ట్ర కౌన్సిలర్ దమారేకుల రవి వ్యవహారించినట్లు పేర్కొన్నారు. నూతన కార్యవర్గ మండల అధ్యక్షులు మధన్‌మోహన్‌రెడ్డి మాట్లాడుతూ 30 శాతం ఐఆర్ ప్రకటించాలని, పెండింగ్ డిఏలను విడుదల చేయాలని, సిఎఫ్, ఈసి పెండింగ్ బిల్లులు చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరారు.

